తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
27 అక్టోబర్ 2026
పేజీలు : 8
Follow :

## ఎన్టిపిసి టౌన్ షిప్ లో వివాహిత ఆత్మహత్య

○ కుటుంబంలో పెను విషాదం
○ ఇద్దరికీ చూపునిచ్చేలా నేత్రదానం



పెద్దపల్లి, అక్టోబర్ 26 (జనంసాక్షి) : ఎన్టిపిసి టౌన్ షిప్ లో నివాస ముంటున్న ఉద్యోగి దాడి మురళి భార్య రోహిణి (36) తన ఉంటున్న క్వార్టర్ లో ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు గత కొద్దిరోజులుగా కడుపు నొప్పి,తలనొప్పితో ,అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పందుతున్నప్పటికీ ఆరోగ్యం మెరుగు పడతలేదని నేపథ్యంలో మనస్థాపనతో మృతి చెందినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎన్టిపిసి ఎస్ ఐ వెంకటస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతురాలికి ఇద్దరు కూతుర్లు శ్రీవల్లి ( 16) శ్రీనిధి (14) ఉన్నారు.రోహిణి నేత్రాలను ఇద్దరికీ వెలుగు నింపేందుకు కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు సదాశయ ఫౌండేషన్ ద్వారా సేకరించారు. ఫౌండేషన్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.పోస్టుమార్టం అనంతరం రోహిణి పార్థివ దేహాన్ని స్వ గ్రామం జూలపల్లి మండలం కాచాపూర్ కు తరలించారు.అనంతరం ఘనంగా అంతిమయాత్ర, లో పాల్గొన్న బంధువులు, గ్రామస్తులు, స్నేహితులున్నారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన సిరిసిల్ల

**వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం**

**ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 26 (జనం సాక్షి) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం నిర్వహించిన స్వామివారి రథోత్సవం భక్తజన సందోహం నడుమ అంగరంగ వైభవంగా సాగింది. వేలాదిమంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. మాడ వీధుల గుండా స్వామివారి రథయాత్ర సాగు తుండగా భక్తులు భక్తిపారవశ్యంతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆది శ్రీనివాస్**

రథోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి రథోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. భక్తుల కోసం స్వామివారు రథంపై ఊరేగింపుగా వస్తున్నారనే విశ్వాసం, భక్తుల ముఖాల్లో కనిపించే ఆనందం, ఆధ్యాత్మిక ఉత్సాహం సనాతన ధర్మ గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు.

**సంప్రదాయాలను భావితరాలకు అందించాలి.**

తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయాలను కాపాడుకోవడంతోపాటు వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కలియుగ దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆరాధన మన సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. బ్రహ్మోత్సవాలు, పూజలు వంటి ధార్మిక కార్యక్రమాలు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.

**రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి**

వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించే ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో భక్తిభావాన్ని, ధార్మిక చింతనను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని, రైతులు ఆనందంగా ఉండాలని, అన్ని వర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రకృతి విపత్తులు, ప్రతికూల పరిస్థితులు తొలగిపోయి రా ష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరిపై స్వామి వారి కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.

**ఆధ్యాత్మిక వైభవానికి పుణ్యక్షేత్రాలు ప్రతీకలు**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ రాజ రాజేశ్వర స్వామి క్షేత్రం శైవ, వైష్ణవ సంప్రదాయా లకు నిలయంగా విరాజిల్లుతోందని ఆది శ్రీనివాస్ అన్నారు. రాజరాజేశ్వర స్వామి ఆలయంతోపాటు సిరిసిల్లలోని ప్రాచీన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం వంటి పుణ్యక్షేత్రాలు ఈ ప్రాంత ఆధ్యాత్మిక వైభవా నికి ప్రతీకలని పేర్కొన్నారు.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా కొనసా గడం సంతోషకరమని, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. భక్తులందరికీ శు భాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి కి 162 దరఖాస్తులు

## అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 26 (జనంసాక్షి) : కరీంనగర్ ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 162 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు అత్యధికంగా 42 దరఖాస్తులు అందాయి. కరీంనగర్ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి 23, గృహనిర్మాణ సంస్థకు 21 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి కి సంబంధించిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

**మండల స్థాయి ప్రజావాణికి 79 దరఖాస్తులు**

జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తంగా 79 దరఖాస్తులు అందాయి. అత్యధికంగా హుజురాబాద్ మండలానికి 14 దరఖాస్తులు రాగా రామడుగు మండలంలో ఒక అర్జీ కూడా అందలేదు.

**వేగంగా కోర్టు కేసుల పరిష్కారం**

జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కోర్టు కేసులను ప్రాధాన్యత ప్రాతిపదికన వేగంగా పరిష్కరిస్తున్నారు. మొత్తం 306 పెండింగ్ కేసుల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. మున్సిపల్ కార్పొరేషన్ లో 11, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో 4 కోర్టు కేసులు అత్యధికంగా పెండింగ్ లో ఉన్నాయి. నిర్ణీత కాల పరిమితిలోగా పెండింగ్ కేసుల పూర్తి పరిష్కారానికి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టింది.

**నగరపాలక సంస్థ ప్రజావాణికి 18 దరఖాస్తులు**

కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన 'ప్రజావాణి' కి ప్రజల నుండి 18 దరఖాస్తులు రావడం జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, పలు డివిజన్లకు చెందిన ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఇందులో టౌన్ ప్లానింగ్ 6, ఇందిరమ్మ 7, ఇంజనీరింగ్ 2, రెవెన్యూ 3 చొప్పున దరఖాస్తులు రావడం జరిగింది. అనాథరైజ్డ్ కన్ స్ట్రక్షన్స్, ఇల్లీగల్ కన్స్ట్రక్షన్స్ సమస్యలు, టాక్స్ రివిజన్, మోటేషన్ తో పాటు నగర అభివృద్ధి పనుల సమస్యలు, ఇందిరమ్మ, డబుల్ బెడ్ రూం దరఖాస్తులు ఇతర విభాగం కు సంబంధించి తదితర సమస్యల పరిష్కారం పై అర్జీలు రావడం జరిగింది. ఇప్పటి వరకు ప్రజావాణికి వచ్చిన మొత్తం దరఖాస్తును క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలని కమిషనర్ ప్రపుల్ దేశాయ్ సెక్షన్ల వారిగా అధికారులకు ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ ఆయాజ్, డిప్యూటీ కమిషనర్ ఖాదర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమిషనర్ రాజమనోహర్, ఈఈ లచ్చిరెడ్డి, డీపీపి బషీరొద్దీన్, ఏసీపి శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా వెంకన్న రథోత్సవం

**రథోత్సవానికి పోటెత్తిన భక్తజనం**

**గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు**

**స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కేటీఆర్**

సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 26 (జనంసాక్షి): సిరిసిల్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు తరలిరావడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. గోవిందా.. గోవిందా.. అంటూ భక్తులు చేసిన నామస్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.బ్రహ్మోత్సవాల చివరి రోజు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజామున 4 గంటల నుంచే ఆలయం వద్ద బారులు తీరారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు రథంపై కొలువుదీరిన

వార్తా లోపలి పేజీలో



## సింగూరు నుంచి రోజు విడిచి రోజు బల్క్ నీటి సరఫరా

**నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి: మిషన్ భగీరథ ఈఈ స్వప్న**



కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (జనం సాక్షి)ఎల్నినో ప్రభావంతో సింగూరు జలాశయంలో నీటిమట్టం తగ్గుతున్న నేపథ్యంలో బల్క్ నీటి సరఫరాను రోజు విడిచి రోజు అందించాలని నిర్ణయించినట్లు బాన్సువాడ మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ ఎస్. స్వప్న తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 28న ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాలకు, 29న బాన్సువాడ, బోధన్ నియోజకవర్గాలకు బల్క్ నీటిని సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తాగునీటిని పొదుపుగా వినియోగించాలని, నీటి వృథాను అరికట్టాలని సూచించారు. ప్రత్యామ్నాయ నీటి వనరులను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, నీటి కొరతను అధిగమించేందుకు ప్రజలందరూ సహకరించాలని ఈ ఈ స్వప్న విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు

**వాల్మీకి సేవలను గుర్తించి రామాలయాల్లో రాములవారి పక్కన విగ్రహాలు ఏర్పాటు చేయాలి**



గంభీరావుపేట, అక్టోబర్ 26, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో వాల్మీకి (బోయ) సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ హాజరయ్యారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మల్లుగారి పద్మ మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి గొప్ప మహనీయుడని, అటువంటి మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహించుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు.వాల్మీకి (బోయ) సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి సేవలను గుర్తించి, ప్రతి రామాలయంలో రాములవారి విగ్రహం పక్కన వాల్మీకి మహర్షి విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలన్నదే తమ సంఘం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని, ఆయన చేసిన సేవలను గుర్తించి తగిన గౌరవం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మూడో వార్డు సభ్యుడు ఎగదండి స్వామి, బాలరాజు, సంఘ సభ్యులు నారాయణ, లక్ష్మణ్, సుభాష్, పెంటయ్య, కిష్టయ్య, రవి, నరసయ్య, సుజాత, పుష్పల, లక్ష్మి, రామవ్వ తదితరులు పాల్గొన్నారు.

## గన్నేరువరం పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం




గన్నేరువరం, అక్టోబర్ 26 (జనంసాక్షి): పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గన్నేరువరం ఎస్సై జి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పోలీస్ వ్యవస్థ పనితీరును వివరించారు. ఎస్సై మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం అమరులైన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏటా అక్టోబర్ 21 నుండి 31 వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ఉండే రికార్డులు, ఫిర్యాదు స్వీకరణ విధానం, డయల్ 112 సేవలు, బాడీ వోర్న్ కెమెరాల పనితీరు గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణతో ఉండాలని, చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విజ్ఞాన్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండలంలో ఇసుక కొరత.. నిలిచిపోయిన నిర్మాణ పనులు

**ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన మండల అభివృద్ధి ఐక్య వేదిక**




ఇల్లంతకుంట అక్టోబర్ 26 (జనంసాక్షి): ఇల్లంతకుంట మండలంలో ఇసుక రవాణా సౌకర్యం లేక ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇతర నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని మండల అభివృద్ధి ఐక్య వేదిక కన్వీనర్ సావనపెల్లి రాకేష్ అన్నారు. ఇసుక కొరత కారణంగా నిర్మాణ పనులు చేపట్టలేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సావనపెల్లి రాకేష్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో పాటు ఇతర నిర్మాణ పనులు చేపడుతున్న వారు ఇసుక అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ పథకాల కింద ఇళ్లు నిర్మించుకుంటున్న పేదలకు ఇసుక కొరత మరింత భారంగా మారిందని, నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి నిర్మాణాలకు అవసరమైన ఇసుకను సులభంగా అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, ప్రజలకు ఇసుక రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు మండల ట్రాక్టర్ అసోసియేషన్ నాయకులు న్యాత అశోక్, ప్రదీప్ గౌడ్, ఎదరే శ్రీనివాస్, పెద్దూరి సురేష్, కుర్ర వేణు, సావనపెల్లి పరశు రాములు, రఘు, నర్సింహా, లింగన్న, వినోద్, మధు తదితరులు పాల్గొన్నారు.

## లింగన్నపేట బ్రహ్మోత్సవాలకు హాజరైన కేటీఆర్

**గరుడసేవలో పాల్గొన్న భక్తులు.. కేటీఆర్‌తో సెల్ఫీలకు యువత ఆసక్తి**

గంభీరావుపేట, అక్టోబర్ 26, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలోని శ్రీ హరిహర దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన గరుడసేవ కార్యక్రమానికి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వేద పండితుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం**

కేటీఆర్ ఆలయానికి చేరుకోగానే ఆలయ కమిటీ చైర్మన్ పాపారావు, వేద పండితులు రాధాకృష్ణ శర్మ, రామాచారి, సప్తగిరి, సుధాకర్ శర్మ తదితరులు వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కేటీఆర్ వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ కమిటీ తరఫున చైర్మన్ పాపారావు, రాధాకృష్ణ శర్మ ,రామాచారి, తీర్థప్రసాదాలు అందజేశారు.



**వైభవంగా గరుడసేవ ఊరేగింపు**

స్వామివారిని గరుడ వాహనంపై అలంకరించి, మంగళవాయిద్యాలు, భజనల నడుమ గ్రామ వీధుల్లో ఊరేగించారు. ఈ వేడుకకు గంభీరావుపేట మండలంతో పాటు వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కేటీఆర్ రాకతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. ఆయనతో సెల్ఫీలు దిగేందుకు యువత, అభిమానులు ఆసక్తి చూపించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రావు, తోట ఆగయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆర్మ్డ్ రిజర్వ్ పనితీరు అభినందనీయం

**క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలి: ఎస్పీ రాజేష్ చంద్ర**



కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (జనం సాక్షి)కామారెడ్డి జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగం పనితీరు అభినందనీయమని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఆర్మ్డ్ రిజర్వ్ పరేడ్‌ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించిన ఆయన.. సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, విధుల నిర్వహణ తీరును సమీక్షించారు. అనంతరం ఆయుధాగారం, స్టోర్, వివిధ విభాగాల ఫైళ్లు, రికార్డులను తనిఖీ చేశారు.బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన ఎస్పీ.. సిబ్బంది నైపుణ్యాన్ని అభినందించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ క్రమబద్ధంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆపరేషన్ కవచ్ వంటి కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ నిబద్ధత, అంకితభావంతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. విధుల్లో ప్రతిభ కనబరిచే సిబ్బందికి రివార్డులు అందజేస్తామని తెలిపారు. పరేడ్ కమాండర్ ఆర్ఐ సంతోష్‌తో పాటు కృష్ణ, నవీన్‌లను అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, ఏఆర్ డీఎస్పీ ఉదయ్ భాస్కర్, ఆర్ఐలు సంతోష్ కుమార్, నవీన్ కృష్ణ, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా ఎంపిక పోటీల్లో రాణించిన ఎన్టీపీసీ స్కేటర్లు



గోదావరిఖని, జనంసాక్షి :ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎంపిక పోటీల్లో రాణించిన ఎన్టీపీసీ యువ స్కేటర్లు, రాష్ట్ర స్థాయి ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించారు. ఎన్టీపీసీ రామగుండం అండ్ తెలంగాణ సహకారంతో, ఎన్టీపీసీ రామగుండం టౌన్‌షిప్‌లోని స్కేటింగ్ రింక్‌లో ఉమ్మడి కరీంనగర్ రోలర్ స్కేటింగ్ జిల్లా ఎంపికలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ మరియు స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, ఉమ్మడి కరీంనగర్ ప్రాంతంలోని నాలుగు జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 80 మంది యువ స్కేటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. 4-18 సంవత్సరాల వయస్సు గల స్కేటర్లు రింక్ మరియు రోడ్ ఈవెంట్లలో ఇన్‌లైన్ మరియు క్వాడ్ స్కేటింగ్ విభాగాలలో పోటీపడి, తమ ప్రతిభ, వేగం మరియు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. తెలంగాణ సిజిఎం (ఓ అండ్ ఎం) ముకుల్ రాయ్, ఎన్టీపీసీ అధికారులు, స్కేటింగ్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గర్వించదగిన విజయంగా, ఎన్టీపీసీ రామగుండం టౌన్‌షిప్‌కు చెందిన నలుగురు పిల్లలు, 2026 నవంబర్ 12 నుండి 15 వరకు హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి స్కేటింగ్ మీట్‌కు అర్హత సాధించారు. వర్ధమాన క్రీడాకారులకు వారి సామర్థ్యాలను ప్రదర్శించడానికి మరియు ఉన్నత స్థాయి పోటీలలో రాణించడానికి అవకాశాలు కల్పించడం ద్వారా, క్రీడలను ప్రోత్సహించడంలో, యువ ప్రతిభను పోషించడంలో ఎన్టీపీసీ నిరంతర నిబద్ధతను ఈ కార్యక్రమం చాటింది.

# గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్



**గోదావరిఖని, జనంసాక్షి** :పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఇండో-అమెరికన్ స్కూల్‌కు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,ప్రజలకు అందిస్తున్న వివిధ పోలీస్ సేవలు, డయల్-112,షీ టీమ్స్,సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే నష్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్,స్టేషన్ రైటర్, వి. హెచ్. ఎఫ్. సెట్, టెలికాన్ఫరెన్స్, ఆన్‌లైన్ ఎఫ్ఐఆర్, పార్ట్ మ్యాప్, ఆయుధాల భద్రపరిచే గది,సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూమ్ తదితర విభాగాల పనితీరును విద్యార్థులకు వివరించారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, మోటార్ వాహన చట్టాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. వివిధ రకాల బందోబస్తు విధులు, సమాజంలో పోలీసుల పాత్ర, బాధ్యతలు, నేరాల నివారణలో పోలీసుల ప్రాధాన్యత గురించి వివరించారు. నేరస్తులను గుర్తించడంలో ఉపయోగించే ఫింగర్‌ప్రింట్ టెక్నాలజీ,ఆధునిక దర్యాప్తు విధానాలు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏదైనా నేరం లేదా సమస్య జరిగినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అవసరమైతే నేరుగా సమీప పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలకు మరింత భరోసా,నమ్మకం కలిగేలా పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి,అక్కడికి వచ్చే బాధితుల సమస్యలను సానుకూలంగా విని, అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చట్టపరిధిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు విద్యార్థులకు వివరించారు. అలాగే ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీ, విద్యార్థులు తమ ఇళ్లకు వెళ్లిన తర్వాత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు లేదా చుట్టుపక్కల ప్రజలకు ఏదైనా సమస్య ఎదురైతే నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలని తెలియజేయాలని సూచించారు. ప్రజల రక్షణ,భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని వారికి తెలియజేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో విద్య ఎంతో ముఖ్యమైనదని, చదువు ఒక్కటే విద్యార్థుల జీవితాల్లో మంచి మార్పును తీసుకురాగలదని పేర్కొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సైలు అనూష, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కమిషనరేట్‌లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**మానవత్వం, సత్యం,ధర్మం విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన వాల్మీకి**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**గోదావరిఖని, జనంసాక్షి** :రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, పోలీస్ అధికారులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ప్రపంచం ఉన్నంతకాలం మహర్షి వాల్మీకి చరిత్ర,ఆయన రచించిన రామాయణం చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం,నీతి,ధర్మం, కర్తవ్యబోధ వంటి విలువలను మానవాళికి అందించిన అమూల్యమైన గ్రంథమని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి బోధనలు సమాజంలో సత్యం, న్యాయం, ధర్మం, సమానత్వం వంటి విలువలను పెంపొందించేందుకు నేటికీ ప్రేరణగా నిలుస్తున్నాయని తెలిపారు. మానవత్వం, సత్యం,ధర్మం వంటి ఉన్నత విలువలను ప్రపంచానికి పరిచయం చేసిన మహర్షి వాల్మీకి సమాజానికి ఆదర్శప్రాయులని అన్నారు. మహర్షి వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన రచనలు మానవ జీవితంలో నైతిక విలువలు, కర్తవ్యనిష్ఠ, ధర్మబద్ధమైన జీవన విధానానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్,వివిధ విభాగాల ఇన్‌స్పెక్టర్లు గోపి,రాజేంద్ర ప్రసాద్, చంద్రశేఖర్ గౌడ్, శ్రీనివాస్,ఆర్ఐలు దామోదర్, శేఖర్,రమేష్,సీసీ సందీప్,ఎస్సైలు ఉపేందర్, సంతోష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయ ముట్టడిని విజయవంతం

**మాట నిలబెట్టుకోని ముఖ్యమంత్రిని నిలదీయడానికి 'చలో తహసీల్దార్'**

**భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో కరపత్రాల పంపిణీ**




**కామారెడ్డి, జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (జనం సాక్షి)**ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో చేపట్టనున్న చలో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం కామారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో రైతులకు కరపత్రాలను పంపిణీ చేసి కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు మాట్లాడుతూ.. రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న హామీల అమలుకు ఒత్తిడి తీసుకురావాలనే ఉద్దేశంతో చలో తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలోని రైతులందరికీ రూ. 2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో అర్హత ఉన్న ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులపై అప్పుల భారం పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేయడం ద్వారా రైతులకు ఆర్థికంగా కొంత ఊరట కల్పించాలని అన్నారు. అదేవిధంగా పోడు భూములు, అసైన్మెంట్ భూములకు పట్టా భూముల హక్కులు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా భూములను సాగు చేసుకుంటున్న రైతులు, గిరిజనులు భూ హక్కుల కోసం ఎదురుచూస్తున్నారని, వారికి చట్టబద్ధమైన హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు రైతు భరోసా, 24 గంటల ఉచిత విద్యుత్, భూమిలేని రైతులకు ఆర్థిక సహాయం, కౌలు రైతులకు భరోసా వంటి హామీలను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం నిర్వహించనున్న చలో ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. రైతులతో పాటు విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు కూడా కార్యక్రమంలో పాల్గొని రైతుల సమస్యలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ రైతులకు కార్యక్రమం ఉద్దేశాలను వివరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల సమస్యలను గుర్తించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి రైతాంగానికి న్యాయం చేయాలని భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబిర్ ఆనంద్ రావు, కామారెడ్డి మండల అధ్యక్షుడు కొమ్మిరెడ్డి చిన్న ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సాయిలు, మండల కార్యవర్గ సభ్యులు స్వామి, రాజయ్య, లక్ష్మణ్ రెడ్డి, రాజు రెడ్డి, శ్యామ్ రెడ్డితో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## కొత్త కోర్టుల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలి

**ఫోర్ట్‌ఫోలియో జడ్జి తంగిరాల మాధవి దేవిని కలిసిన బార్ కౌన్సిల్ సభ్యుడు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు**



**కరీంనగర్ లీగల్, అక్టోబర్ 26 (జనంసాక్షి):**కరీంనగర్ జిల్లాకు మంజూరైన కొత్త కోర్టులను త్వరగా ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు పొన్నం అశోక్ గౌడ్, కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం ఫోర్ట్‌ఫోలియో జడ్జి తంగిరాల మాధవి దేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కోర్టును సందర్శించాలని ఆమెను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, జనరల్ సెక్రటరీ చంద్రపాటి కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సుంకె దేవకిషన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ బెజ్జంకి శ్రీకాంత్ పాల్గొన్నారు. జిల్లాలో కొత్త కోర్టుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, న్యాయవాదులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## సఫాయి కార్మికులకు స్వల్ప గాయాలు



**ముస్తాబాద్ అక్టోబర్ 26 (జనం సాక్షి)** ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది రాజనర్సు,సుధాకర్ ద్విచక్ర వాహనంపై సిరిసిల్ల నుంచి ముస్తాబాద్‌కు వస్తుండగా గూడెం గ్రామం వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. రహదారిపై అకస్మాత్తుగా కుక్క అడ్డురావడంతో ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి బ్రేక్ వేయగా వాహనం అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ ఘటనలో వారికి స్వల్ప గాయాలయ్యాయి.

## ఫారం పండ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ భూక్య



**ముస్తాబాద్ అక్టోబర్ 26 (జనం సాక్షి)**గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, వ్యవసాయానికి తోడ్పాటునందించే లక్ష్యంతో విబి రాంజీ పథకంలో భాగంగా మోర్రపూర్ గ్రామంలో ఫారం ఫండ్ పనులను సోమవారం ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ భూక్య రాజు నాయక్,ఉపసర్పంచ్ బాధవత్ రవికుమార్ కార్యక్రమంలో పాల్గొని పనుల ప్రారంభానికి సహకరించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు ఉపాధి హామీ కూలీలకు పని కల్పించేందుకు ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా మోర్రపూర్ గ్రామంలో ఫారం ఫండ్ పనులు ప్రారంభించడం ద్వారా గ్రామీణ అభివృద్ధికి మరింత ప్రాధాన్యం కల్పించనున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనులను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, గ్రామ కార్యదర్శి, మేట్లు రమేష్, నర్సింహా, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెడ్‌మాస్టర్ గీట్ల దామోదర్ కుటుంబానికి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరామర్శ



**గోదావరిఖని, జనంసాక్షి** :సింగరేణి పాఠశాల రిటైర్డ్ హెడ్ మాస్టర్ గీట్ల దామోదర్ మరణించడంతో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ దుర్గానగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దామోదర్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ, ఈ విషాద సమయంలో వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# గుండ్ల చెరువు కాలువకు ఆక్రమణల అడ్డంకి




**హుజురాబాద్, అక్టోబర్ 26 (జనం సాక్షి)** :అలైన్‌మెంట్ మార్చి శాశ్వత నిర్మాణాలు.. చెరువుకు చేరని ఎస్సారెస్పీ నీరు కాలువ ఆక్రమణలు తొలగించి, మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు. హుజురాబాద్ పట్టణంలోని గుండ్ల చెరువుకు నీరందించే ఎస్సారెస్పీ ఉపకాలువ ఆక్రమణలకు గురికావడంతో చెరువుకు నీరు చేరడం లేదని గుండ్ల చెరువు రక్షణ సమితి నాయకులు ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. సుమారు 100 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఈ చెరువు కింద వందల ఎకరాల ఆయకట్టు ఉండగా, చేపల పెంపకంపై ఆధారపడి 250 ముదిరాజ్ కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని తెలిపారు. ఎస్సారెస్పీ నుంచి వచ్చే 16ఏ ఉపకాలువను పలుచోట్ల ఆక్రమించడంతో పాటు అలైన్‌మెంట్ మార్చి ఇదే కాలువపై శాశ్వత నిర్మాణాలు చేపట్టారని, దీంతో సాగునీరు చెరువుకు చేరకుండా చిలుకవాగులోకి వెళుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు పట్టణంలోని పలు వార్డుల మురుగునీరు ఈ కాలువలో చేరడంతో నీరు కలుషితమై దుర్వాసన వెదజల్లి సమీప నివాసితులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ నక్షా ఆధారంగా సర్వే చేసి ఆక్రమణలు తొలగించి నాలాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. మురుగునీరు ఇదే కాలువలో చేరకుండా ప్రత్యేక డ్రైనేజీ నిర్మించి, ఎస్సారెస్పీ వచ్చే సాగునీటిని గుండ్ల చెరువుకు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండె చెరువు రక్షణసమితి నాయకులు సాయికృష్ణ, అభినయ్, పసుల స్వామి, రైతులు క్యాస రమేష్, కొలిపాక చిన్న, దేవుని సమ్మయ్య, రాజు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు కామారెడ్డి మహిళా జట్టు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 26 (జనం సాక్షి)**73వ రాష్ట్రస్థాయి సీనియర్ మహిళా కబడ్డీ పోటీలకు కామారెడ్డి జిల్లా మహిళా సీనియర్ కబడ్డీ జట్టు బయలుదేరింది. కామారెడ్డిలో నిర్వహించిన సెలక్షన్ క్యాంపు విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం 14 మంది క్రీడాకారిణులతో కూడిన జట్టు ఖమ్మం జిల్లా సత్తుపల్లికి బయలుదేరినట్లు కామారెడ్డి కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. రాజన్న తెలిపారు. 33 జిల్లాల నుంచి జట్లు పాల్గొనే ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో కామారెడ్డి జట్టు ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో రాణించి భవిష్యత్‌లో జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యేలా క్రీడాకారిణులు కృషి చేయాలని ఆయన సూచించారు. సెలక్షన్ క్యాంపులో అసోసియేషన్ అధ్యక్షులు బి. భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్. రాజన్న, కార్యదర్శి జగదీశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్. నగేష్, ఈసీ సభ్యులు నాగరాజు, ప్రభు, గణేష్, గోపి గణేష్‌తో పాటు సీనియర్ పీఈటీలు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు. జట్టు సభ్యులకు అసోసియేషన్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

### ఇందిరమ్మ ఇళ్ల మార్కౌట్, విజిబి--జీ రామ్ జీ పనులను వేగవంతం చేయాలి: కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 (జనం సాక్షి)** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. సోమవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 79 ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం అన్ని మండలాల ఎంపీడీవోలతో నిర్వహించిన సమీక్షలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మార్కౌట్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. అలాగే విజిబి--జీ రామ్ జీ పథకం పనులను ప్రతి చోట 20 నుంచి 30 మంది కూలీలతో చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించకుండా నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వి. విక్టర్, ఎన్.వై. గిరి, జెడ్పీ సీఈఓ చందర్, డీఆర్వో పాండు తదితరులు పాల్గొన్నారు.

# సార్.. ఒక్క ఫోటో ప్లీజ్!" అంటూ అడిగిన పెద్దావిడ

### ఆప్యాయంగా సెల్ఫీ దిగిన కేటీఆర్



**గంభీరావుపేట, అక్టోబర్ 26, జనం సాక్షి:**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఓ పెద్దావిడ నుంచి ఆప్యాయమైన అభ్యర్థన ఎదురైంది. "సార్.. ఒక్క ఫోటో దిగాలి" అంటూ ఆమె అడగడంతో కేటీఆర్ సాదరంగా స్పందించారు. ఆ పెద్దావిడను దగ్గరకు తీసుకుని ఆమెతో కలిసి సెల్ఫీ దిగారు. దీంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రజలతో ఆప్యాయంగా మెలుగుతూ కేటీఆర్ సెల్ఫీ దిగిన ఈ క్షణం అక్కడున్న వారిని ఆకట్టుకుంది.

# రోడ్డు ప్రమాద బాధితులు పీఎం రహత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**గోదావరిఖని, జనంసాక్షి** :రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ప్రమాదం జరిగిన వెంటనే సకాలంలో అత్యవసర వైద్య చికిత్స అందించడంతో పాటు,చికిత్స ఖర్చుల భారం తగ్గించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం రహత్ పథకాన్ని అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులు సద్వినియోగం చేసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్ సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి తొలి దశలోనే అత్యవసర వైద్య సేవలు అందించడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించేందుకు అవకాశం ఉంటుందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను ఆలస్యం చేయకుండా సమీపంలోని పీఎం రహత్ పథకం కింద ఎంప్యానెల్ చేయబడిన ఆసుపత్రులకు తరలించి, అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లిజిల్లాల్లో పీఎం రహత్ పథకం కింద 15 ఎంప్యానెల్ చేయబడిన ఆసుపత్రుల్లో అర్హులైన రోడ్డు ప్రమాద బాధితులకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పథకం నిర్దేశించిన అర్హత నిబంధనలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా గరిష్ఠంగా రూ. 1.50 లక్షల వరకు,ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందే అవకాశం ఉంటుందని వెల్లడించారు.

**ప్రజలు పాటించాల్సిన సూచనలు**

రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయం కోసం 112 నంబర్‌కు సమాచారం అందించాలి. ప్రమాదంలో గాయపడిన వారిని వీలైనంత త్వరగా సమీపంలోని పీఎం రహత్ పథకం కింద ఎంప్యానెల్ చేయబడిన ఆసుపత్రికి తరలించేలా సహకరించాలి. బాధితులకు అవసరమైన అత్యవసర వైద్య చికిత్స అందే విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలి. పీఎం రహత్ పథకం కింద వైద్య సేవలు పొందేందుకు ఆసుపత్రి సిబ్బందిని సంప్రదించి, అవసరమైన వివరాలు మరియు సంబంధిత సమాచారాన్ని అందించాలి. ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే సమయంలో వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని,వైద్య సిబ్బంది సూచనలు పాటించాలి. ప్రమాద బాధితులకు సహాయం చేసే సమయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించి, పోలీసు, వైద్య సిబ్బందికి పూర్తిగా సహకరించాలి. పీఎం రహత్ పథకంపై ప్రజలు అవగాహన పెంపొందించుకుని,అర్హులైన ప్రమాద బాధితులకు ఈ పథకం ద్వారా అందుబాటులో ఉన్న వైద్య ప్రయోజనాలు అందేలా సహకరించాలి. రోడ్డు ప్రమాదం జరిగిన అనంతరం సకాలంలో అందించే అత్యవసర వైద్య చికిత్స బాధితుల ప్రాణాలను కాపాడటంలో అత్యంత కీలకమైనదని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. ప్రమాద బాధితులను వీలైనంత త్వరగా ఆసుపత్రికి తరలించడం,వారికి అవసరమైన వైద్య సేవలు అందేలా చూడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రజలు పీఎం రహత్ పథకంపై అవగాహన కలిగి ఉండటంతో పాటు,రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన అర్హులైన బాధితులకు పథకం ద్వారా లభించే ప్రయోజనాలు అందేలా సంబంధిత పోలీసు, వైద్య సిబ్బందికి సహకరించాలని పోలీస్ కమిషనర్ కోరారు.




# ఎల్-21 కెనాల్ ప్రతిపాదనను రద్దు చేయాలని మందు డబ్బాలతో వాటర్ ట్యాంక్ ఎక్కి రైతుల నిరసన

### కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామన్న తహసిల్దార్,ఎస్సై హామీతో దిగొచ్చిన రైతులు

### దాదాపు గంటపాటు గ్రామంలో ఉత్కంఠ

**చిగురుమామిడి అక్టోబర్ 26(జనంసాక్షి):**గౌరవెల్లి ప్రాజెక్టు ఉపకాలువ నిర్మాణం కోసం ప్రతిపాదించిన ఎల్-21 కెనాల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో బాధిత రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. సోమవారం గ్రామంలోని రైతు వేదిక వద్ద ఉన్న వాటర్ ట్యాంక్‌పైకి క్రిమిసంహారక మందు డబ్బాలతో ఎక్కి రైతులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు జీల సంపత్,మంతెన శంకర్ బాబు,జీల రవి,చందు,జీల ఐలయ్య, జేరిపోతుల రవి వర్మ, మంతెన మహేందర్, మంతెన శ్రీనివాసులు మాట్లాడుతూ ఎల్-21 కాలువ నిర్మాణం వల్ల తమకు చెందిన సుమారు 7ఎకరాల 13గుంటల విలువైన వ్యవసాయ భూములు, ప్లాట్లు పూర్తిగా నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఎలాంటి ప్రయోజనం లేని ఈ కాలువ ప్రతిపాదనను వెంటనే రద్దు చేసి, తమ భూములను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





నిరుపేద రైతులమైన తాము ఈ ప్రాజెక్టు వల్ల రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇదే గ్రామానికి చెందిన జీల సంపత్ అనే రైతు మాట్లాడుతూ తన వ్యవసాయ పొలం నుండే మూడు కాలువలు వెళు ుండడంతో దాదాపు 6ఎకరాల సాగుభూమిని కోల్పోతున్నానని కన్నీరుమున్నీరయ్యారు. రైతులు వాటర్ ట్యాంక్‌పైకి ఎక్కి ఆందోళన చేస్తున్న సమాచారం అందుకున్న తహసిల్దార్ కనకయ్య,ఎస్సై జగదీశ్వర్,సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు .ట్యాంక్‌పై ఉన్న రైతులతో వారు చర్చలు జరిపారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి,పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అధికారుల భరోసాతో రైతులు తమ ఆందోళనను విరమించి కిందకు దిగివచ్చారు. కోట్లాది రూపాయల విలువచేసే ప్లాట్లు నిర్మించిన స్థలంలో నుండే ఈ కాలువ నిర్మాణం ఉందని దీంతో పెద్ద ఎత్తున నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు,ప్రభుత్వం స్పందించి తమ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జీల మల్లేష్,జీల దనేందర్,జీల కుమారస్వామి,జీల రాజేశం, మంతెన శ్రీనివాస్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరురాలు దివంగత కానిస్టేబుల్ గాజుల సౌమ్యకు ఘన నివాళి

## కేంద్ర ప్రభుత్వం పంపిన పోలీస్ అమరవీరుల సంస్మరణ స్మారక జ్ఞాపికను కుటుంబ సభ్యులకు అందజేసిన డీపీఈవో

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 జనంసాక్షి:** తెలంగాణ రాష్ట్ర ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) డైరెక్టర్ ఆదేశాల మేరకు, విధి నిర్వహణలో అసాధారణ సాహసం ప్రదర్శించి ప్రాణాలర్పించిన దివంగత ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య త్యాగాన్ని స్మరిస్తూ, అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక స్మారక జ్ఞాపికను (గౌరవ పురస్కారం) నిజామాబాద్ డీపీఈవో కార్యాలయంలో ఆమె తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు శాఖాపరంగా ఘనంగా అందజేయడం జరిగింది. జిల్లా ప్రొహిబిషన్ ఢ ఎక్సైజ్ అధికారి (ఆఖఇూ) కె.జి. నందగోపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది యూనిఫాంలో హాజరై సౌమ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీపీఈవో కె.జి. నందగోపాల్ మాట్లాడుతూవిధి నిర్వహణలో కుమారి గాజుల సౌమ్య కనబరిచిన తెగువ, త్యాగం శాఖలోని ప్రతి ఒక్కరికీ నిరంతరం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. జిల్లా పరిధిలో ఎక్సైజ్ నేరాలను మూలాల నుంచి సమూలంగా నిర్మూలించడానికి అధికారులు, సిబ్బంది పూర్తి అంకితభావంతో పనిచేయడమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. అమరురాలైన సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖతో పాటు ప్రభుత్వం అన్ని వేళలా సంపూర్ణ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి సత్వర తోడ్పాటు అందించినందుకు గాను ముఖ్యమంత్రి కి, ఎక్సైజ్ శాఖ మంత్రి కి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ/ఎక్సైజ్), ఎక్సైజ్ కమిషనర్ కి, జిల్లా కలెక్టర్ కి మరియు తెలంగాణ ప్రభుత్వానికి శాఖ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ (ంయా) వి. నర్సయ్య, నిజామాబాద్ ట్రైనీ ఏఈఎస్ గాయత్రి, ఎస్హెచ్ఓ సరిత, బోధన్ ఎస్హెచ్ఓ భాస్కర్ రావు, భీమ్‌గల్ ఎస్హెచ్ఓ చంద్రమోహన్, నిజామాబాద్ ఎస్సై సంజీవ్ కుమార్ పాల్గొన్నారు. అలాగే హెచ్‌సీ ఢ




ఈసీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈ. రవికుమార్, జోనల్ అధ్యక్షుడు పవార్ కైలాష్, జిల్లా అధ్యక్షుడు సునీల్ కుమార్, టీఎన్జీవోస్ ఎక్సైజ్ సెంట్రల్ ఫోరమ్ వైస్ ప్రెసిడెంట్ కె. అరుణ్ కుమార్, ఇతర కానిస్టేబుల్ యూనియన్ నాయకులు, కార్యాలయ సూపరింటెండెంట్, మినిస్టీరియల్ సిబ్బంది మరియు జిల్లా ఎగ్జిక్యూటివ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని అమరురాలికి నివాళులర్పించారు.




# ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా పోలీసు వారిని సంప్రదించవచ్చు

### కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య

### ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాది దారుల నుండి 39 ఫిర్యాదులను స్వీకరణ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 జనం సాక్షి:**
ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నీరుగా పోలీసులను సంప్రదించవచ్చని కమిషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య తెలిపారు. సోమవారం నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ మరియు సి.ఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియ జేశారు. వివిధ ఫిర్యాదు లకు సంబందించిన 39 ఫిర్యాదు లను స్వీకరించారు.

# బాల్కొండ గ్రామపంచాయతీ నిధుల వివరాలపై ఆర్టీఐ దరఖాస్తు

## ప్రభుత్వ నిధులు, ఖర్చుల పూర్తి వివరాలు కోరిన పంజా గౌడ్

**బాల్కొండ, అక్టోబర్ 26 (జనంసాక్షి):**
బాల్కొండ గ్రామపంచాయతీకి వివిధ ప్రభుత్వ శాఖల నుంచి వచ్చిన నిధులు, వాటి ఖర్చుల వివరాలు కోరుతూ పంజా గౌడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి (పీఐఓ)కు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద దరఖాస్తు సమర్పించారు. 2025 డిసెంబర్ 17 నుంచి 2026 అక్టోబర్ 26 వరకు గ్రామపంచాయతీకి ప్రభుత్వం, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఇతర ప్రభుత్వ శాఖల ద్వారా వచ్చిన నిధుల పూర్తి వివరాలను అందించాలని కోరారు. ఆయా నిధులతో చేపట్టిన పనులు, ఖర్చు చేసిన మొత్తాలు, పథకాల వివరాలు, బిల్లులు, వోచర్లు, చెక్కులు, కాంట్రాక్టర్లు, సంబంధిత వ్యక్తులకు చేసిన చెల్లింపుల వివరాలను అందించాలని దరఖాస్తులో పేర్కొన్నారు.



అదేవిధంగా 2025 డిసెంబర్ 17 నాటికి గ్రామపంచాయతీ ఖాతాలో ఉన్న నిధుల నిల్వ, 2026 అక్టోబర్ 26 నాటికి మిగిలి ఉన్న నిధుల వివరాలను కూడా ఇవ్వాలని కోరారు. ప్రజా అవసరాల కోసం కేటాయించిన ప్రభుత్వ నిధులు ఏ విధంగా వినియోగించారో తెలుసుకునేందుకు నిధుల రాక, ఖర్చుల వివరాలను విడివిడిగా అందించాలని పంజా గౌడ్ తన దరఖాస్తులో కోరారు.

# మగ్దంపూర్ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ○నలుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్.. రూ.5,070 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- ○జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై శివకుమార్

**నిజాంసాగర్ (జనంసాక్షి):**
మగ్దంపూర్ గ్రామ శివారులో డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి చేసి నలుగురిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి రూ.5,070 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ, మండల పరిధిలో ఎవరైనా డబ్బులు పెట్టి పేకాట లేదా ఇతర జూద కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో జూదం వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని, యువత ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మండల పరిధిలో ఎక్కడైనా జూదం ఆడుతున్నట్లు సమాచారం తెలిసినవారు పోలీసులకు తెలియజేయాలని ఎస్సై కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడేవారిపై నిరంతరం నిఘా ఉంచి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# నర్వ పాత చెరువుకు లీకేజీ.. ఇసుక సంచులతో మరమ్మతులు!

- ○తూము నుంచి వృథాగా పోతున్న నీటిని అరికట్టేందుకు నీటిపారుదల శాఖ చర్యలు
- ○చెరువుకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి.. రైతులు, గ్రామస్థుల విజ్ఞప్తి

**నిజాంసాగర్, అక్టోబర్ 26(జనంసాక్షి):**
మహమ్మద్‌నగర్ మండలంలోని నర్వ గ్రామ శివారులో ఉన్న నర్వ పాత చెరువు తూము నుంచి నీరు లీకేజీ రూపంలో బయటకు ప్రవహిస్తుండడంతో నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. చెరువులో నిల్వ ఉన్న నీరు లీకేజీ కారణంగా వృథాగా బయటకు వెళ్లి, నీటి మట్టం తగ్గిపోతుండడంతో సమస్యను అరికట్టేందుకు సోమవారం మరమ్మతు పనులు చేపట్టారు. ఇందులో భాగంగా నీటిపారుదల శాఖ సిబ్బంది ఇసుక సంచులను ఉపయోగించి లీకేజీని నియంత్రించే ప్రయత్నం చేశారు.

**ఇసుక సంచులతో తాత్కాలిక మరమ్మతులు**

నర్వ పాత చెరువు తూము వద్ద నుంచి నీరు నిరంతరంగా బయటకు ప్రవహిస్తుండటంతో చెరువులో నీటి నిల్వ తగ్గిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో సంబంధిత అధికారులు సమస్య తీవ్రతను గుర్తించి, నీటిని వృథా కాకుండా కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టారు. నీటిపారుదల శాఖలో విధులు నిర్వహిస్తున్న లస్కర్ల సహకారంతో తూము వద్ద ఇసుక సంచులను ఏర్పాటు చేసి లీకేజీని అరికట్టేందుకు పనులు చేపట్టారు. ఈ మరమ్మతు పనులను నీటిపారుదల శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ కాశీనాథ్ దగ్గరుండి పర్యవేక్షించారు.



**నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి**

ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వినియోగించుకోవడంతో పాటు చెరువుల్లో నిల్వ ఉన్న నీటిని సంరక్షించుకోవడం ఎంతో అవసరం. భవిష్యత్తులో తాగునీరు, సాగునీటి అవసరాలు పెరిగే అవకాశం ఉండటంతో అందుబాటులో ఉన్న నీరు వృథా కాకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉంది. ఈ నేపథ్యంలో నర్వ పాత చెరువు లీకేజీ సమస్యను అధికారులు తాత్కాలికంగా నియంత్రించేందుకు చర్యలు చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**శాశ్వత మరమ్మతులు చేపట్టాలని రైతుల డిమాండ్**

నర్వ పాత చెరువు తూము వద్ద లీకేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు, రైతులు పేర్కొంటున్నారు. ఇసుక సంచులతో చేపడుతున్న మరమ్మతుల వల్ల తాత్కాలికంగా లీకేజీ తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, తూముకు పూర్తిస్థాయి మరమ్మతులు చేపడితేనే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.
చెరువులో నీటి నిల్వ తగ్గిపోతే భవిష్యత్తులో సాగునీటి అవసరాలపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చెరువును పరిశీలించి, లీకేజీకి గల కారణాలను గుర్తించి, అవసరమైన నిధులు కేటాయించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. చెరువులో ఉన్న నీటిని సంరక్షించి, రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్,సాక్స్ లు పంపిణీ

**భిక్కనూరు అక్టోబర్ 26 (జనం సాక్షి):**
భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు షూస్,సాక్స్ లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కోడూరి సాయగౌడ్ పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇస్తూ,ఆరోగ్య పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం తద్వారా పాఠశాలలో విద్యాభ్యాసానికి మరింత ఉత్సవం లభిస్తుందని తెలిపారు. ఈక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సవితారెడ్డి,ఉపసర్పంచ్ చైతన్య కొండల్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి,వార్డు సభ్యులు,డ్వాక్రా సంఘాల సభ్యులు హాజరైన క్రమంలో పాఠశాల ప్రాంగణం పండగ వాతావరణంతో విద్యార్థుల ముఖాల్లో ఆనంద ఉత్సాహంతో పాఠశాల సందడిగా మారింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొని అధికారులకు ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భీమ్ గల్ దళిత ఐక్య సంఘటన ఆధ్వర్యంలో ప్రజావాణి లో పిర్యాదు

**భీంగల్ అక్టోబర్ 26 జనంసాక్షి:** భీమ్ గల్ మండలం పిప్రి (తీ) గ్రామానికి చెందిన జంగం మోహన్ కు మద్దతుగా దళిత ఐక్య సంఘటన భీమ్గల్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో నోడల్ అధికారికి జంగం మోహన్ 05/10/2026 న ప్రజావాణిలో ఇచ్చిన పిర్యాదుకు అధికారులనుండి , తేదీ: 24/09/2026 రోజున పోలీస్ స్టేషన్ భీంగల్ లో ఇచ్చిన పిర్యాదుకు కూడా ఎలాంటి స్పందన లేకపోవడం తో ప్రజావాణి కి డప్పుల దండోరతో వచ్చి పిర్యాదు చేశారు ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ,,1982 లో అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ పిప్రి ( తీ) గ్రామంలో నిరుపేదలయిన బఇ (మాల మాదిగ ) లకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఒక్కరికి 144 గజాల చొప్పున ఇచ్చారు. అందులో తమ ఇల్లు ప్రక్కన వాకిల్లో అరిగేలా జనార్ధన్ కుటుంబ సభ్యులు అక్రమంగా కబ్జా చేస్తూ తమ ఇంటి పై దాడి చేశారు అని 11/06/2018 రోజున పిర్యాదు ఇచ్చాముఅన్నారు. భీమ్గల్ పోలీస్ లకు కంప్లైంట్ ఇవ్వగా ఊరు పెద్దల సమక్షంలో అరిగేలా జనార్ధన్ క్షమాపణలు చెపుతూ తమ కుటుంబ సభ్యులకు ఎలాంటి హక్కు లేదని ఒప్పంద పత్రం రాసిచ్చినాడని ఇప్పుడు సర్పంచ్ అయిన తర్వాత అధికార బలం, పార్టీ బలం చూసుకొని తమ ఇల్లు పక్కన స్థలంలో పశువుల పేడ, చెత్త వేస్తూ మా మనోభావాలు దెబ్బ తీసే విధంగా ప్రవర్తిస్తూ దౌర్జన్యంగా మా స్థలాన్ని కబ్జా చేస్తున్నాడనీ ఈ విషయమై పోలీస్ స్టేషన్ భీమ్గల్ లో పిర్యాదు చేయగా ఎలాంటి స్పందన లేదు గ్రామ పంచాయతీ మండల కార్యాలయాల్లో ఇందిరమ్మ ఇండ్ల పట్టాల గురించి అడగగా మావద్ద లేవు పోయినవి అని చెప్తున్నారనీ ,దళిత ఐక్య సంఘటన భీమ్గల్ ఆధ్వర్యంలో పోలీస్, అధికారులను మేల్కొలిపే విధంగా డప్పుల దండోరతో ప్రజావాణికి రావడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య సంఘటన అధ్యక్షుడు కండె కాంతయ్య ,పత్రి రాజేందర్, పర్స నవీన్ ,చితలూరి అవినాష్ ,తుమ్మ రవీందర్ ,చెప్పాలా పనింద్ర, పిప్రి ( తీ ) గ్రామస్థులు జంగం రఘువీర్ ,జంగం కిరణ్ ,జంగం బాల పురుషోత్తం, జంగం రత్న రావ్, జంగం ప్రమోద్ ,జంగం నవకాంత్ ,ఏనుగందుల ప్రణయ్ ,జంగం జలంధర్ ,జంగం శేఖర్ ,పెండా శశికుమార్,జంగం రాకేష్, జంగం సతీష్ ,జంగం శ్రీనివాస్ ,గోలి రాహుల్,జంగం ఛత్రపతి,పెండ పెద్ద భాజన్న,జంగం జశ్వంత్ ,జంగం బాజీరావు, జంగం అప్సర్ తదితరులు పాల్గొన్నారు.




## పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సైబర్ నేరాల నివారణకు విద్యార్థుల సలహాల వ్యాసరచన పోటీ



**లింగంపేట్ అక్టోబర్ 26 (జనంసాక్షి)** లింగంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సైబర్ నేరాల నివారణకు విద్యార్థుల సలహాలు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని ఏఎస్ఐ పెంటయ్య తెలిపారు.జిల్లా పోలీసు అధికారుల ఆదేశానుసారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల నివారణ విద్యార్థుల సలహాలు మరియు వ్యాసరచన పోటీలు వారికి నిర్వహించడం జరిగిందన్నారు.విజేతలకు బహుమతులను త్వరలో పంపించేస్తామని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో ఆసక్తితో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్, ఏఎస్ఐ పెంటయ్య లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రంగిలో నత్తనడకన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం

### ప్రభుత్వ నిర్లక్ష్యంపై బీఎస్పీ నేతల ధ్వజం

### రెండేళ్లయినా పూర్తికాని పనులు..

### వెంటనే ఆసుపత్రిని అందుబాటులోకి తేవాలని డిమాండ్



**రుద్రంగి అక్టోబర్ 26 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు ఆదివారం సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు రుద్రంగి మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. రెండేళ్ల క్రితం ప్రారంభించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తికాలేదని, పనులు నత్తనడకన సాగుతున్నాయని విమర్శించారు. ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇప్పటికీ ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, టైల్స్ తదితర పనులు పెండింగ్ లోనే ఉన్నాయని తెలిపారు. వైద్యం కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి వెళ్లాల్సి రావడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.సీనియర్ నాయకుడు కాదాసు మహేందర్ మాట్లాడుతూ.. విద్య, వైద్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం 90 శాతం పూర్తయిందని చెబుతూ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందని ఆరోపించారు. వాస్తవంగా ఇంకా అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.ఇప్పటికైనా నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా ఆసుపత్రిని పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి కట్కూరి వినోద్, నాయకులు కట్కూరి అనిల్, కాదాసు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావం.. ఆరుతడి పంటల వైపు రైతులు!

### వజ్జేపల్లిలో 'ఖేత్ బచావో అభియాన్'పై అవగాహన



**సదాశివనగర్, అక్టోబర్ 26 (జనంసాక్షి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని ఏఈఓ ప్రణీత సూచించారు. సదాశివనగర్ మండలం వజ్జేపల్లి గ్రామంలో నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్' (సాగుభూమి సంరక్షణ) కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, పంట మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, నీటి సంరక్షణ, పంట అవశేషాల నిర్వహణతో భూసారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. యాసంగిలో వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, నీటి లభ్యతకు అనుగుణంగా మొక్కజొన్న, జొన్న, శనగ, సజ్జ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగిస్తూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధాబాయి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.



## మురికి కాలువ అనుమతి కోసం ప్రజావాణిలో ఫిర్యాదు ఇచ్చిన కాలనీవాసులు

**లింగంపేట్ అక్టోబర్ 26 (జనంసాక్షి)** లింగంపేట మండల కేంద్రంలోని రెండో వార్డులో మురికి కాల్వకు అనుమతి ఇవ్వాలని కాలనీవాసులు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. రెండో ఒకటో వార్డు పరిధిలో మురికి కాలువలు లేకపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మురికి కలువా లేకపోవడం వల్ల వర్షాకాలంలో మురికి నీరు అంతా రోడ్లపై ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. అంతేగాకుండా ఇండ్లలోని మురికి నీరు రోడ్లపై ప్రవహించడంతో ప్రజలు నడవలేకపోతున్నారన్నారు. కొందరు మురికి కాల్వ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని మురికికాలువ నిర్మాణం చేపట్టినట్లయితే శాశ్వతంగా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి అనుమతి ఇవ్వాలని నిర్మాణానికి సహకరించాలని వారు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో అందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. ఫిర్యాదు చేసినవారిలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనుల జాప్యంపై నేడు మాధవనగర్ బ్రిడ్జి వద్ద నిరసన దీక్ష

### దినేష్ పటేల్ కులాచారి,జిల్లా అధ్యక్షులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 జనంసాక్షి:** మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ఇందూర్ ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది కేవలం ఒక బ్రిడ్జి సమస్య మాత్రమే కాదు, జిల్లా ప్రజల ప్రధాన జీవన్మరణ సమస్యగా మారింది. ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఇందూర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తేదీ: 27 అక్టోబర్ 2026, మంగళవారం ఉదయం 10:00 గంటలకు మాధవనగర్ రైల్వే బ్రిడ్జి వద్ద నిరసన దీక్ష చేపడుతున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నిరసన దీక్షలో ఇందూర్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి, పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి మరియు బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.ఈ బ్రిడ్జి మంజూరు కోసం ఎంపీ ధర్మపురి అర్వింద్ చేయని ప్రయత్నం లేదు. కేంద్ర ప్రభుత్వ వాటాను 25 శాతం నుంచి ఏకంగా 50 శాతానికి పెంచి పూర్తి నిధులు మంజూరు చేయించారు.బ్రిడ్జి పనులు ప్రారంభమైన నాటి నుంచి గతంలో అర్వింద్ కి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. నేడు కమీషన్ల కక్కుర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం పనులను అటకెక్కించింది. మాధవనగర్, అర్సపల్లి రెండు బ్రిడ్జిల నిర్మాణాల జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వమే కారణం, బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని గతంలో ఎంపీ ధర్మపురి అర్వింద్ గారు దీక్ష చేపడితే, నాపైన, పార్టీ నాయకులు పైన అక్రమ కేసులు బనాయించారు. ఇప్పటికీ తాము కోర్టుల చుట్టూ తిరుగుతున్నా ప్రజా సమస్యలపై పోరాటం ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.బ్రిడ్జి అడిషనల్ ప్రపోజల్ దాదాపు ?9 కోట్ల ప్రతిపాదనలపై ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఎంపీ అర్వింద్ కలిసి నిధుల ఫైలును ఫైనాన్స్ విభాగానికి పంపించారు. అయితే గత రెండు సంవత్సరాలుగా ఆ ఫైలును ఫైనాన్స్ విభాగంలో తొక్కిపెట్టి నిధులు విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారు.మరోవైపు, 100 శాతం కేంద్ర నిధులతో చేపడుతున్న అర్సపల్లి రైల్వే బ్రిడ్జికి భూసేకరణ చేసి ఇవ్వాలని కోరుతుంటే, అర్వింద్ ధర్మపురి గారు దీక్ష చేస్తున్నారని తెలిసిన కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి రాష్ట్ర ప్రభుత్వమే నిధులు విడుదల చేస్తుందంటూ ప్రగల్భాలు పలుకుతున్నారు. కనీస పరిజ్ఞానం లేకుండా కాంగ్రెస్ నేతలు ప్రజలను మభ్యపెడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మాధవ్ నగర్ రైల్వే బ్రిడ్జికి నిధులు విడుదల చేయాలని, పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు.నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాభివృద్ధి కమిటీలు , ఆటో యూనియన్లు, వర్తక-వ్యాపార సంఘాలు, కుల సంఘాల నాయకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, పెట్రోల్ పంపు యాజమాన్యాలు, వాహనదారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ దీక్షకు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రతి పక్ష పార్టీల మాటలు నమ్మవద్దు

**ఎలినినో ప్రభావంపై ప్రజలు అప్రమత్తముగా ఉండండి**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాట్ పల్లి నగేష్ రెడ్డి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 జనం సాక్షి:**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ గారితో కలిసి విలేకరుల సమావేశంలో పాల్గొన్న కాట్ పల్లి నగేష్ రెడ్డి.ఈ సందర్భంగా నగేష్ రెడ్డి మాట్లాడుతు మా ప్రభుత్వం వచ్చి 3సంవత్సరాలలో గత 2సంవత్సరాలలో పుష్కళంగా వర్షాలు పడ్డాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా నాణ్యమైన కరెంట్ ఇచ్చామని,కాని దురదృష్టవషాత్తు ఈ సంవత్సరం ఎలినినో ప్రభావం వలన వర్షాలు సరిగా పడలేవని ఈ ప్రభావం ప్రపంచంలోని 110 దేశాలతో పాటు,మన దేశం,మన రాష్ట్రమలో కూడా ఉందని దీన్ని ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువు అని అనడం వారి అవివేకాన్ని తెలియజేస్తుందన్నారు.మన జిల్లాలో ఉన్న ముఖ్య నాయకులు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సుదర్శన్ రెడ్డి,భూపతి రెడ్డి మరియు జిల్లాలోని ముఖ్య నాయకుల చొరవతో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కరెంట్ సరఫరా చేసి, రైతులు నష్టపోకుండా వారిని ఆదుకున్నామని తెలిపారు.ఈ సంవత్సరం కూడా ముందస్తుగా పడిన వర్షాలతో నిజాంసాగర్ లో 10టీఎంసీ నీటి నిల్వతో అదేవిదంగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టుతో 40టీఎంసీ లతో రైతులకు కొంత ఊరట కలిగిందన్నారు.రాష్ట్రములో గతంలో విద్యుత్ వినియోగం 13వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం చేస్తుంటే ఈ సంవత్సరం రాష్ట్రంలో సుమారు 20వేల మెగావాట్ల విద్యుత్ వినియోగిస్తునారన్నారు. మన జిల్లాకు 300మెగావాట్ల యూనిట్ల కోట ఉంటే రైతులను ఆదుకోవాలని 750 మెగావాట్లను వినియోగించుకోవడం జరిగిందన్నారు.అంటే సగటుగా రోజు 500మెగావాట్ల విద్యుత్ను వాడుతున్నామన్నారు .అయినా ప్రతి పక్షాలు మాట్లాడుతు ఈ ఎలినినో తెచ్చింది రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ ప్రభుత్వం అంటున్నారని ప్రతి పక్షాలకు సిగ్గుండి మాట్లాడుతున్నారో సిగ్గులేకుండా మాట్లాడుతున్నారో ప్రజలు అన్ని గమనిస్తునరన్నారు. ఆనాడు కరోనా వచ్చిన సమయంలో ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని కరోనా యావత్తు ప్రపంచం మొత్తం వచ్చిందని, ప్రతి పక్ష పార్టిగా మా కాంగ్రెస్ పార్టీ అప్పటి ప్రభుత్వానికి మద్దత్తు తెలిపామే తప్ప ఏనాడు కరోనాను బిఆర్ఎస్ తెచ్చి ప్రజల ప్రాణాలు తీసిందని అనలేదన్నారు. ఈ ఎలినినో వలన వర్షాలు పడకపోతే హరీష్ రావ్ మరియు కేటిఆర్ రేవంత్ రెడ్డి మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడ్తునరన్నారు.బిడ్డ హరీష్ మరియు కేటిఆర్ మీ మాటలకు వ్యతిరేకంగా మేము కూడా మీ తోలు తీస్తాం చీరేస్తాం అనచ్చు కాని మాది కాంగ్రెస్ పార్టీ గాంధేయా పార్టీ మాకు ఒక పద్ధతి ఉందని ప్రతి పక్ష పార్టీలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ ది అని తెలిపారు. జిల్లా రైతంగాన్ని ఒకటే కోరుతున్నాం కాంగ్రెస్ పార్టీ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రతి పక్ష పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సన్న వడ్లకు 500బోనస్ ఇచ్చిన ఘనత మాది అని,ఈ సిజన్లో వివిధ రాష్టం నుండి వ్యాపారులు ఇక్కడి రైతుల వద్దకి వచ్చి ప్రస్తుతం దాదాపు 3200నుండి 3400వరకు సన్న వడ్లను కొంటున్నారంటే రేవంత్ రెడ్డి కారణమని తెలిపారు.రైతులు రెండవ పంటగా వరిని వేయకుండా అరుతడి పంటలు వేయండి అని కోరడం జరిగింది.ప్రజలకు ముందుగా తాగు నీరు ముఖ్యమని కావున ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడాలని గ్రామ స్థాయిలో కూడా ప్రజలు నీటిని వృధా చేయకుండా వాడాలని కోరారు.నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతు ఎలినినో ప్రభావం దేశం మొత్తంతో పాటు మన రాష్ట్రము లో కూడా ఉంటే తాటి చెట్టుల పెరిగిన హరీష్ రావ్ కి అవగింజ అంత తెలివి లేదని,రామారావు డ్రామారావు అని మండిపడ్డారు.ఎలినినోను ఎలా ఎదుర్కోవాలో సూచనలు ఇస్తే తీస్కుంటామని అనవసరంగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోమన్నారు. ప్రభుత్వం ఎలినినో ను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని అదేవిదంగా నగర ప్రజలు త్రాగు నీటిని వృధా చేయకుండా నల్ల కులాఇలను అనవసరంగా ఓపెన్ చేయవద్దని తెలిపారు.రాష్ట్ర ఊర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ మాట్లాడుతు ఇప్పటివరకు జిల్లా అధ్యక్షులు చెప్పినవన్నీ వాస్తవాలు ప్రజలు గమనించాలని, అదేవిదంగా సర్ పైన ఢిల్లీలో నవంబర్ 1న పెద్ద ఎత్తున రాంలిలా మైదానంలో జరిగే కార్యక్రమంను విజయవంతం చేయవలసిందిగా పార్టీ కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్,నగర మేయర్ ఉమారాణి, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యులు రామకృష్ణ,జిల్లా బబి సెల్ అధ్యక్షులు యాదగిరి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కౌడప్ శరత్,గాదారి గోపి, రత్నాకర్ గౌడ్,జిల్లా పార్టీ కోశాధికారి భక్త వత్సలమ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల నర్సయ్య,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రాజా నరేందర్ గౌడ్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజేంద్ర ప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, ప్రవీణ్ గౌడ్,కార్పొరేటర్లు ఎర్రం గంగాధర్,అహ్మద్, రవి, గణేష్,రఘు, నరేందర్,కిషన్,మహిళా కాంగ్రెస్ నాయకులు

## ఇందల్వాయి ప్రజావాణికి అధికారుల గైర్హాజరు



**ఇందల్వాయి, అక్టోబర్ 26 (జనంసాక్షి):** ఇందల్వాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి పలు శాఖల అధికారులు హాజరుకావడం లేదని ఎంపీడీవో అనంతరావు తెలిపారు. ఇరిగేషన్, ఆర్అండ్బీ, ట్రాన్స్కో, ఆర్డబ్ల్యూఎస్, ఐకేపీ, అటవీ శాఖలకు చెందిన అధికారులు గైర్హాజరు కావడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు ప్రజావాణికి తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. సమస్యలు ఉన్న ప్రజలు ప్రతి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదులు అందజేయవచ్చని ఎంపీడీవో అనంతరావు తెలిపారు.

## ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చినటువంటి వాగ్దానంలు అమలు చేయాలని

**భారత్ కిసాన్ సాంగ్ ఆధ్వర్యంలో ధర్నా,ఎమ్మార్వో కు వినతి**



**లింగంపేట్ అక్టోబర్ 26(జనంసాక్షి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చినటువంటి వాగ్దానంలో అమలు చేయాలని భారత్ కిసాన్ సాంగ్ లింగంపేట శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు.

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పలువురు రైతులు పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చారు 30 నిమిషాల పాటు అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు డిమాండ్లు పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు ఎమ్మార్వో సురేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు

ప్రభుత్వం ఎన్నికలో ఇచ్చినటువంటి వాగ్దానాలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు వరంగల్ డిక్లరేషన్ ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. రుణమాఫీ చేయలేదని రైతు బీమా రైతు బంధు ఉద్యోగ భర్తీ కౌలు రైతులు తోపాటు పలు వాగ్దానాలను ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ కిసాన్ సంఘ అధ్యక్షులు ఎల్లాల సాయి రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాజా గౌడ్, ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్, ఆయా గ్రామానికి చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటల వైపు రైతులను ప్రోత్సహించాలి

**ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 జనం సాక్షి:** ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రబీ సీజన్లో రైతులను ఆదుకోవాలని, పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి కలెక్టర్ కి మెమొరండం అందజేశారు.ఈ సందర్భంగా ఏ ఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో రైతులను వరి పంట వేయవద్దంటూ అలాగే రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లించాలని కలెక్టర్ గారిని వేల్పూర్ భూమయ్య,దేశెట్టి సాయి రెడ్డిలు కోరారు.మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, జొన్న, కుసుమ, ఆవాలు, పెసర, మినుము, శనిగలు, తదితర పంటల వైపు రైతులను ప్రోత్సహించి ఈ పంటలకు విత్తనాలు ప్రభుత్వమే ఎస్సీ ఎస్టీ రైతులకు ఉచితంగా, మిగతా రైతులకు 80 శాతం సబ్సిడీపై ఇవ్వాలని వారు కోరారు. ఖరీఫ్ సీజన్లో తీసుకున్న రైతుల రుణాలను వాయిదా వేసి రబి సీజన్ గాను కొత్త రుణాలు ఇవ్వాలి. అలాగే పశు గ్రాస కొరతను నివరించడానికి గడ్డి విత్తనాలను, ధానాలను 80శాతం సబ్సిడీ పై అందించి పాడి పశువు గొర్రె మేక రైతులను ఆదుకోవాలి అన్నారు.యంత్ర లక్ష్మీలో రైతులకు సరిపడా అన్ని రకాల యంత్రాలను 80 శాతం సబ్సిడీతో అందించాలి గ్రామాలలో ఉపాధి పనులను విస్తరించి సంవత్సరానికి ఒక మనిషికి రెండు వందల రోజుల పని దినాలు కల్పించాలి అలాగే రోజుకు 700 రూపాయలు కూలి ఇవ్వాలి. ఎల్ నినో ను అడ్డం పెట్టుకొని వ్యాపారస్తులు నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెంచుతున్నారని వారన్నారు.గత సంవత్సరం సన్న బియ్యం కింటాల్ మీద 3000 నుండి 3500 వేలకు పెరిగినవి. రేషన్ షాపులలో ఒక్కొక్కరికి ప్రస్తుతం ఇస్తున్న ఆరు కిలోలకు బదులు ప్రతి ఒక్కరికి 12 కిలోల చొప్పున ఇవ్వాలని అలాగే బియ్యంతో పాటు ఇతర పప్పులు నూనెలు చింతపండు తదితర 12 రకాల వస్తువులను అందించి ప్రజలను ఆదుకోవాలని భూమయ్య సాయి రెడ్డి లు ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వాలు రైతులకు , రైతు కూలీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. కిసాన్ సమ్మాన్ నిధి 12 వేలకు బదులు 20,000 రూపాయలకు పెంచాలని అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు చెల్లించాలని వరన్నారు..రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న సంవత్సరానికి 12,000 బకాయిలతో సహా చెల్లించాలని కరెంటును నిరంతరంగా 12 గంటల పాటు ఇవ్వాలని అన్నారు.మంచిప్ప 21 ప్యాకేజి కి తగిన నిధులు కేటాయించి సత్వారమే పనులు పూర్తి చేయాలనీ వారు కోరారు. కరువు నివారణ చర్యలు చేపట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఉన్న విపత్తు నిధులను కేటాయించాలి. కావున రాష్ట్ర ప్రభుత్వము తక్షణమే కరువు నివారణ చర్యలు చేపట్టి ప్రజలను ఆదుకోవాలని వేల్పూర్ భూమయ్య దేశెట్టి సాయి రెడ్డి లు కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి. సాయిలు, ఎల్. పర్వన్న, సహాయ కార్యదర్శి దేద వత్ బన్సీ, జిల్లా నాయకులు ఎస్. అనంతయ్య. ఎస్. విట్టల్, నర్సాగౌడ్, రాపాని గంగాధర్, ఐఎఫ్టియు జిల్లా నాయకులు : భూమయ్య డి. మల్లికార్జున్, ఎం. శివకుమార్, జేపీ గంగాధర్,శంకర్, ఎలాప్ప, అశోక్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.



## సేవా భావానికి నిలువెత్తు సత్కారం

**- రిటైర్డ్ ఐపీఎస్ ఉప్పు తిరుపతికి ఆసంపల్లి వాసు ఘన సన్మానం**

**సుల్తానాబాద్,అక్టోబర్ 26(జనంసాక్షి) :** మండలంలోని మంచరామి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఉప్పు తిరుపతిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆసంపల్లి వాసు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆసంపల్లి వాసు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం మంచరా మి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఉప్పు తిరుపతి ఎస్సైగా సీఐగా డిఎస్పీగా, ఐపీఎస్ హోదాలో ఐజిగా పదోన్నతి పొంది, వరంగల్,ఖమ్మం ప్రాంతాలలో విధులు నిర్వహించి, రిటైర్డ్ కావడం పెద్దపల్లి జిల్లాకే గర్వకారణమన్నారు.రిటైర్డ్ అయిన తర్వాత ప్రజలకు సేవ చేయాలన్న ఏకైక లక్ష్యంతో మంచరామి గ్రామ సర్పంచ్ గా తన సతీమణి ఉప్పు లక్ష్మీని సర్పంచిగా చేశారని స్పష్టం చేశారు.గ్రామానికి సేవ చేయాలన్న లక్ష్యంతో పోటీ చేసినట్లు,ప్రజాసేవే లక్ష్యంగా ముందుకెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్న రమేష్ గౌడ్ తో పాటు సుంక వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



## దాసరి ప్రశాంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**సుల్తానాబాద్,అక్టోబర్ 26(జనంసాక్షి) :**

ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ యువ నేత దాసరి ప్రశాంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సుల్తానాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు ఐత్‌రాజుపల్లి గ్రామ సర్పంచ్ ధీ కొండ భూమేష్ కుమార్,నారాయణపూర్ గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు పకీర్ యాదవ్ తదితరులు దాసరి ప్రశాంత్ రెడ్డి ని కలిసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దాసరి ప్రశాంత్ రెడ్డి నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తనయుడిగా, నియోజకవర్గ ప్రజలందరికీ యువతకు పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు.దాసరి ప్రశాంత్ రెడ్డి రానున్న రోజులలో మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని వారు కోరారు.



## అంబ భవాని దేవాలయంలో అన్నదానం

**పౌర్ణమి సందర్భంగా అన్నప్రసాద వితరణ..**

**2 వేల మంది భక్తుల హాజరు**

**సిరిసిల్ల టౌన్, అక్టోబర్ 26 (జనం సాక్షి):**

సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ శ్రీ అంబ భవాని దేవాలయ ప్రాంగణంలో ఆదివారం పౌర్ణమిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవి శరన్నవరాత్రోత్సవాలు ముగిసిన సందర్భంగా నిర్వహించిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.దాదాపు 2 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంబ భవాని దేవాలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## కథలాపూర్ మండల జి.పి. ఓ. నూతన కార్యవర్గం ఎన్నిక

**కథలాపూర్,అక్టోబర్ 26(జనం సాక్షి )**



కథలాపూర్ మండల జీపీవో ల సంఘం యొక్క నూతన కార్యవర్గాన్ని ఈరోజు ఎన్నుకోబడినది. అధ్యక్షులుగా: రత్నాల ప్రశాంత్ (జీపీవో భూషణ్ రావు పేట) ఉపాధ్యక్షులుగా కుంభం శ్రీనివాస్ (జీపీవో పెగ్గర్ల) ప్రధాన కార్యదర్శిగా కోరం రాజ్ పాల్ (జీపీవో తండ్రియల్) కోశాధికారిగా మగ్గిడి ప్రశాంత్ (జీపీవో ఇప్ప పెల్లి) ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. ఇట్టి కార్యక్రమంలో మండలము యొక్క జీవోలు అందరూ పాల్గొన్నారు. ఇట్టి నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని శ్రీయుత మండల తాసిల్దార్ మరియు ఆర్ ఐ మరియు ఇతర సిబ్బంది అభినందనలు తెలియజేసినారు.

## దిగ్విజయంగా కొండగట్టు 46వ గిరి ప్రదక్షణ

**మల్యాల అక్టోబర్ 26 (జనంసాక్షి)**



తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు 46వ గిరి ప్రదక్షణ సోమవారం చిలుకూరి బాలాజీ శివాలయ అర్చకులు రామదాస్ సురేశ్ ఆత్మారాం ఆధ్వర్యంలో దిగ్విజయంగా పూర్తయింది.ఈ ఆధ్యాత్మిక యాత్రకు ప్రస్తుతం ఆదరణ పెరిగింది భక్తులను ఆధ్యాత్మికత వైపుకు తీసుకెళు _ందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.జైశ్రీరామ్ జై హనుమాన్ స్వామివారి ని మదిలో తలుచుకుంటూ గిరిప్రదక్షిణ లో పాల్గొని అంజన్న దర్శనం చేసుకుంటున్నారు.గిరి ప్రదక్షణలో మండల కేంద్రంలోని వివిధ గ్రామాల నుండే కాక రాష్ట్రంలోని సుధీర ప్రాంతాల నుంచి భక్తులు గిరిప్రదక్షిణకు వస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**సుల్తానాబాద్,అక్టోబర్ 26(జనంసాక్షి) :**

మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన ఎర్రవెల్లి మనోహర్‌రావు తల్లి, అంబేద్కర్ కాలనీకి చెందిన కల్లేపల్లి చంద్రయ్య ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల రమేష్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, కల్లేపల్లి శంకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే 'సుల్తానాబాద్ ప్యాక్స్' అగ్రస్థానం

**- 79 మార్కులతో రికార్డు ప్రతిభ. ఆదర్శంగా నిలుస్తున్న సుల్తానాబాద్ సహకార సంఘం**

**- సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సంఘ కార్యదర్శి బూర్గు సంతోష్**

**సుల్తానాబాద్,అక్టోబర్ 26(జనంసాక్షి) :**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో విస్తరించి ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పనితీరుపై నిర్వహించిన మూల్యాంకనంలో సుల్తానాబాద్ ప్యాక్స్, 79 మార్కులు సాధించి, జిల్లాలోనే అత్యుత్తమ స్థానంలో నిలిచిందని సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సంఘ కార్యదర్శి బూర్గు సంతోష్, ప్యాక్స్ పాలకవర్గం స్పష్టం చేశారు.రైతులకు సకాలంలో రుణాలు అందించడం,





ఎరువుల విత్తనాల సరఫరాను సమర్ధవంతంగా నిర్వహించడం, ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టడం, వ్యాపార వైవిధ్యీకరణ, రుణాలు తిరిగి రాబట్టడంలో ప్రతిభ చూపడంతో పాటు, డిజిటలైజేషన్ ఉత్తమ నిర్వహణ ప్రమాణాలు పాటించినందుకు గాను సుల్తానాబాద్ ప్యాక్స్‌కు ఈ 79 మార్కులు దక్కడం పని తీరుకు నిదర్శనం అన్నారు.ఈ సందర్భంగా ప్యాక్స్ పి.ఐ.సి. ఛైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ,"ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అన్ని ప్యాక్స్‌ల కంటే మన సుల్తానాబాద్ ప్యాక్స్ 79 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణం. రైతు సోదరుల నమ్మకం, పాలక వర్గ సభ్యుల సహకారం, సంఘ సిబ్బంది నిరంతర శ్రమ వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందన్నారు. ముమ్ముందు కూడా రైతులకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని,ఈ విజయం పట్ల సంఘ సభ్యులు, స్థానిక రైతులు, పాలకవర్గం హర్షం వ్యక్తం చేశారు. సంఘం అభివృద్ధికి సహకరించిన అధికారులకు సిబ్బందికి, రైతు సోదరులకు ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సంఘ కార్యదర్శి బూర్గు సంతోష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సుల్తానాబాద్ సహకార సంఘానికి మరింత గుర్తింపు రావడం పట్ల సంఘ పరిధిలోని పలువురు రైతులు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రహీంఖాన్‌పేటలో వృద్ధురాలి ఆత్మహత్య

**ఇల్లంతకుంట అక్టోబర్ 26(జనంసాక్షి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహీంఖాన్‌పేట గ్రామానికి చెందిన దాడి దేవేంద్ర (75) అనారోగ్య సమస్యలతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దాడి దేవేంద్ర గత కొన్ని సంవత్సరాలుగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. పలు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు సమాచారం. ఈ క్రమంలో అక్టోబర్ 25వ తేదీ ఉదయం 10 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. దీంతో ఆమె మృతి చెందింది.మృతురాలి కుమారుడు రమణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోక్సో చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**- జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్**

**సుల్తానాబాద్,అక్టోబర్ 26(జనంసాక్షి) :**

పోక్సో చట్టం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. సోమవారం పాన్ ఇండియా సురక్షిత్ బచపాన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీ హైస్కూల్ (బాలికల) లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 26 నుండి 31 వరకు పోక్సో చట్టం పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. 18 సం.ల లోపు బాల బాలికలకు పోక్సో చట్టం వర్తిస్తుందని,చట్టంలో పొందుపరిచిన అంశాల ఆధారంగా బాల బాలికలకు రక్షణ ఉంటుందని తెలిపారు. సోషల్ మీడియా పట్ల అమ్మాయిలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల వలలో పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.బాలికలకు ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే మండల న్యాయ సేవాధికార సంస్థ సంప్రదించినట్లయితే సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్,ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు ఆకారపు సరోత్తం రెడ్డి, బొయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, వేముల స్నేహ,స్కూల్ ప్రిన్సిపాల్ దివాకర్, ఉపాధ్యా యులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి గోపాలస్వామి గుడి భూములను పరిరక్షించాలి



సుల్తానాబాద్, అక్టోబర్ 26(జనంసాక్షి) : మండలం లోని గర్రెపల్లిలో అతి పురాతన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ భూములను పరిరక్షించాలని మాజీ ఎంపీపీ సమిండ్ల శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల రవీందర్ గౌడ్,సోమవారం తహసీల్దార్ బషీరొద్దీన్ ను కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్యాక్రాంతమైన, కొందరు అక్రమంగా అమ్ముకున్న వేణుగోపాలస్వామి గుడి భూములను గుర్తించి స్వాధీనం పరచాలని కోరారు. ఆలయ భూములకు హద్దులు నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల రవీందర్ గౌడ్,కన్న రమేశ్ గౌడ్,మాదాసు అంజన్న పటేల్,తదితరులున్నారు.

# మానవతా సదన్' చిన్నారులు ఉన్నత స్థానాలకు ఎదగాలి

## ఆకాంక్షించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 26 జనం సాక్షి:**

డిచ్పల్లిలోని మానవతా సదన్ చిన్నారులు ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకాంక్షించారు. డిచ్పల్లిలో కొనసాగుతున్న మానవతా సదన్ ను కలెక్టర్ సోమవారం సాయంత్రం సందర్శించారు. సుమారు రూ. 8.25 కోట్ల రూపాయలను వెచ్చిస్తూ మానవతా సదన్ లో నూతనంగా నిర్మించదల్చిన భవన సముదాయాల కోసం స్థల పరిశీలన జరిపారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న నిర్మాణాలు, కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, డార్మెటరీ, ప్లే గ్రౌండ్, లైబ్రరీ తదితర వాటిని కలెక్టర్ సందర్శించి సౌకర్యాలను పరిశీలించారు. కొత్తగా నిర్మించిన వాటిని వినియోగిస్తూ, పాత భవనాల గదులను కూల్చివేసి వాటి స్థానంలో అన్ని సదుపాయాలతో కూడిన డార్మెటరీలు, కిచెన్, డైనింగ్ హాల్ లను బాలబాలికలకు వేర్వేరుగా నిర్మించాలని అధికారులకు సూచించారు. అనాథ పిల్లల కోసం ఉద్దేశించిన ఈ పనులను పక్కాగా, ప్రణాళికాబద్ధంగా నిర్దేశిత నమూనా మేరకు జరిపించాలని, ఎక్కడ కూడా చిన్నపాటి అవకతవకలకు తావు ఉండకూడదని అన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, తానే స్వయంగా నిర్మాణ పనుల నాణ్యతను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తానని తెలిపారు. వెంటనే పనులను చేపట్టి నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.



అప్పటివరకు మానవతా సదన్ బాలబాలికలకు నడిపల్లిలోని సీ.ఎం.సీ కళాశాలకు చెందిన హాస్టల్ భవనంలో వసతి కల్పించాలని సూచించారు. మానవతా సదన్ కు చెందిన బాల బాలికలు ఎంతో శ్రద్ధతో నిర్వహిస్తున్న కిచెన్ గార్డెన్ ను చూసి కలెక్టర్ అభినందించారు. సదన్ నిర్వహణ తీరుతెన్నుల గురించి ఎంతో ఆసక్తితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న వనరులను, జిల్లా యంత్రాంగం తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తాము అనాథలం, తమకు తల్లితండ్రులు లేరు అనే భావన పిల్లల దరి చేరకుండా వారికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు సమకూర్చేందుకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం చొరవ చూపుతోందని అన్నారు. ఈ సందర్భంగా సదన్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమంను కలెక్టర్ ప్రశంసిస్తూ, చిన్నారులకు తన వెంట తెచ్చిన బహుమతులను అందజేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ భుజంగరావు, ఇంచార్జి డీఈఓ సాయాగౌడ్, తహసీల్దార్ సతీష్, ఎంఈఓ జి.నరేష్, మానవతా సదన్ లైజనింగ్ ఇంచార్జ్ సుధాకర్, రమేష్ తదితరులు ఉన్నారు.

# మండల ఆర్టిఐ రక్షక్ కన్వీనర్ నియామకం

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## చీకోటి సాయి మణికంఠ

**భిక్కనూరు అక్టోబర్ 26 (జనంసాక్షి)**



భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త చీకోటి సాయి మణికంఠ భిక్కనూరు మండల ఆర్టిఐ రక్షక్ కన్వీనర్ గా ఎన్నికయ్యారు.రాష్ట్ర ఆర్టిఐ రక్షక్ అధ్యక్షుడు సతీష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల ఆర్టిఐ రక్షక్ కన్వీనర్ చికోటి సాయి మణికంఠ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈబాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఆర్టిఐ రక్షక్ అధ్యక్షుడు సతీష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు,మండల ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ప్రభుత్వ వివిధ శాఖల పనితీరుకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడంలో ప్రజలకు చేరవేయడంలో తన వంతుగా కృషి చేస్తానన్నారు.ప్రజలకు కావలసిన సమాచారాన్ని ప్రభుత్వ కార్యాలయం నుంచి ఆర్టిఐ ద్వారా సమాచారం పొందే అవకాశం ఉందని ప్రజలు ఈచట్టని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తానని సాయి మణికంఠ స్పష్టం చేశారు చట్టం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడంలో ముందుంటానని తెలిపారు.

# బాలల భద్రతే లక్ష్యం హక్కుల పరిరక్షణే ధ్యేయం

## విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించాలి

## నిజామాబాద్‌లో 'సురక్షిత్ బచ్‌పన్ అభియాన్' కింద న్యాయ చైతన్య సదస్సు




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 26 జనంసాక్షి:**

బాలలపై లైంగిక నేరాల నివారణ, వారి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి నీలిమ ముద్దసాని, సెకండ్ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ పి. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బాలల భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో, సుప్రీంకోర్టు, తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు నాల్సా చేపట్టిన సురక్షిత్ బచ్పన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నిజామాబాద్ నగరంలోని దుబ్బ ప్రాంతంలో ఉన్న వసుధ హైస్కూల్‌లో విద్యార్థులకు న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం?2012 (పోక్సో)పై అవగాహన కల్పించడంతో పాటు బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, చట్టపరమైన రక్షణ అంశాలను వివరించారు. ఈ అవగాహన కార్యక్రమాలు అక్టోబరు 26 నుంచి 31వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

### హక్కులపై అవగాహనతోనే రక్షణ

ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చట్టాలను గౌరవిస్తూ, చట్టవిరుద్ధమైన చర్యలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. బాలలపై లైంగిక వేధింపులు, దుర్వినియోగం వంటి ఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తమకు ఎదురయ్యే అనుచిత ప్రవర్తనను గుర్తించి విశ్వసనీయ పెద్దలకు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.గుడ్ టచ్?బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండటం ప్రతి చిన్నారికి అవసరమని పేర్కొన్నారు. తమ శరీరంపై తమకు హక్కు ఉందనే విషయాన్ని పిల్లలు గుర్తించాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, భయపెట్టినా, రహస్యంగా ఉంచాలని ఒత్తిడి చేసినా మౌనంగా ఉండకుండా సహాయం కోరాలని వివరించారు. బాలలపై జరిగే లైంగిక నేరాలను నిరోధించడంలో కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం కీలక పాత్ర పోషించాలని తెలిపారు.

### ఆకర్షణలకు లోనుకాకుండా భవిష్యత్తుపై దృష్టి

విద్యార్థి దశ జీవితానికి పునాది వంటిదని, ఈ సమయంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయని న్యాయమూర్తులు పేర్కొన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల ఆరోగ్యం, చదువు, భవిష్యత్తు దెబ్బతింటాయని హెచ్చరించారు. తెలిసీ తెలియని వయసులో ఆకర్షణలకు లోనై, ప్రేమ పేరుతో జరిగే మోసాలకు గురికాకుండా విచక్షణతో వ్యవహరించాలని సూచించారు.పోక్సో చట్టంలోని నిబంధనలు, బాలలతో సంబంధం ఉన్న అంశాల్లో చట్టపరమైన బాధ్యతల గురించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరూ మంచి చెడులను బేరీజు వేసుకొని, క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా నడుచుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.

### బాలలకు అండగా న్యాయవ్యవస్థ

బాలల హక్కుల పరిరక్షణకు సుప్రీంకోర్టు నుంచి జిల్లా న్యాయస్థానాల వరకు న్యాయవ్యవస్థ అండగా ఉంటుందని న్యాయమూర్తులు భరోసా ఇచ్చారు. మహిళలు, పిల్లల భద్రతకు ప్రాధాన్యమిస్తూ, ఏదైనా సమస్య ఎదురైతే భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. బాలల రక్షణ విభాగం, షీ టీమ్స్, పోలీస్‌స్టేషన్లు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందుబాటులో ఉన్న సహాయ సేవల గురించి వివరించారు.బాలల భద్రత, మహిళల రక్షణ, చట్టాలపై అవగాహన పెంపొందించడమే ఈ న్యాయ చైతన్య సదస్సు ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి నీలిమ ముద్దసాని, సెకండ్ అడిషనల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ పి. శ్రీనివాస్, చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ అధికారులు రాజ్‌కుమార్ సుబేదార్, మహమ్మద్ సదుల్లా, అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ బాలాజీ, ప్రతిభ, వసుధ హైస్కూల్ ప్రిన్సిపాల్ నితీష్ మాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో గ్రామ సేవా కమిటీ వినతి

## తాగునీటి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి

### నాలుగు నెలలుగా పనిచేయని వాటర్ ట్యాంక్ మోటారు..

### తాత్కాలిక మట్టి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

**గంభీరావుపేట, అక్టోబర్ 26, జనం సాక్షి:**

గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో గ్రామ సేవా కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం రెండు ప్రధాన అంశాలపై అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

### నాలుగు నెలలుగా తాగునీటికి ఇబ్బందులు

గాంధీ వద్ద ఉన్న వాటర్ ట్యాంకుకు సంబంధించిన మోటారు నాలుగు నెలలుగా చెడిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయిందని గ్రామ సేవా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందన లేకపోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేయాల్సి వచ్చిందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాగులో చెడిపోయిన మోటారును మరమ్మతు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరించాలని కోరారు.

### తాత్కాలిక మట్టి రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

వాగు వద్ద బ్రిడ్జి సమీపంలో చేపట్టిన తాత్కాలిక మట్టి రోడ్డు పనులను వేగవంతం చేసి, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించి అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ



సేవా కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సేవా కమిటీ సభ్యులు మోతే నారాయణ, జెల్ల ఉదయ తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడిలో ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య..

### కేసు నమోదు చేసిన పోలీసులు



**చిగురుమామిడి అక్టోబర్ 26(జనంసాక్షి):** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఒక వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం..చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన మల్లం బాలయ్య (60) కొంతకాలంగా మానసిక ఆందోళనతో బాధపడుతున్నారు.ఈ క్రమంలో రాత్రి సమయంలో బాలయ్య తన ఇంట్లో ఫ్యాన్ హుక్‌కు ప్లాస్టిక్ తాడుతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఉదయం గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.మృతుడి కుమారుడు మల్లం అంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చిగురుమామిడి ఎస్సై కేసు నమోదు చేశారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని తదుపరి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై వివరించారు.

## సెంటినరీ కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షులుగా బైరి శంకర్ ఏకగ్రీవ ఎన్నిక



**రామగిరి, అక్టోబర్ 26, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా బైరి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం సాయంత్రం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన సంఘం నూతన కమిటీ ఎన్నికల్లో ఆయనను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల కార్యక్రమాన్ని రామగిరి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బండారి సదానందం, ఉపాధ్యక్షులు చిలువేరు స్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు వైకుంఠం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సత్తయ్య, రామగిరి మండల గౌరవ అధ్యక్షులు ఏల్లే రామ్మూర్తి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బైరి శంకర్ మాట్లాడుతూ, తన ఎన్నికకు సహకరించి, తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన పద్మశాలి కులబంధువులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, పద్మశాలి కులబంధువుల ఐక్యతకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అందరినీ కలుపుకొని సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.సెంటినరీ కాలనీ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా బైరి శంకర్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో పద్మశాలి కులబంధువులు, సంఘం నాయకులు పలువురు ఆయనను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## పోచమ్మ ఆలయానికి నీటి సౌకర్యం, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి

### జీఎంకు వినతిపత్రం అందజేసిన 17వ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప రాములు



**యైటింక్లైన్ కాలనీ (జనంసాక్షి), అక్టోబర్ 26:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్‌లో సిరికే క్వార్టర్ల పక్కన నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయానికి భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ డివిజన్ కార్పొరేటర్ అనుము స్వరూప రాములు సంబంధిత జీఎంకు వినతిపత్రం అందజేశారు. ఆలయానికి నల్లా కనెక్షన్, వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడంతో పాటు రాత్రి వేళల్లో భక్తులకు ఇబ్బందులు కలగకుండా రెండు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఆలయానికి వచ్చే భక్తులతో పాటు స్థానిక కాలనీ ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్పొరేటర్ వినతిపై జీఎం సానుకూలంగా స్పందించి, సంబంధిత పనులను వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, కొయ్యల వంశీ పాల్గొన్నారు.

## వీణవంక జాతీయస్థాయి విజయదశమి పురస్కారం

### ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కుమార్




**వీణవంక అక్టోబర్ 26 (జనం సాక్షి)** వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాల వీణవంక ప్రిన్సిపాల్ ఎం. కుమార్ జాతీయస్థాయి విజయదశమి పురస్కారానికి ఎంపిక కావడం పట్ల కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ప్రిన్సిపాల్ కుమార్ కు ఘనంగా శాలువాతో సన్మానం నిర్వహించారు. హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభ వేదికగా ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో సేవలందిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి కుమార్‌ను స్వర్ణ కంకణంతో సత్కరించినట్లు తెలిపారు.సాహిత్యం సమాజంలోని ఆలోచనలు, విలువలను ప్రజలకు చేరవేసే శక్తివంతమైన మాధ్యమమని, సాహిత్య, సాంస్కృతిక రంగాలకు సేవలందిస్తున్న ప్రతిభావంతులను గుర్తించి గౌరవించడం అభినందనీయమని పలువురు అధ్యాపకులు పేర్కొన్నారు.జాతీయస్థాయి పురస్కారానికి ఎంపికైన ప్రిన్సిపాల్ ఎం.కుమార్‌ను కళాశాల సిబ్బంది శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. తమ కళాశాల ప్రిన్సిపాల్‌కు జాతీయస్థాయి గుర్తింపు లభించడం కళాశాలకే గర్వకారణమని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథపాలకుడు రామ్మోహన్, అధ్యాపకులు కత్తెరసాల రవీందర్, శైలజ, సుమలత, కరుణ, స్వప్న, బోధనేతర సిబ్బంది ఎం.డి.తాజుద్దీన్, రాజశేఖర్‌తోపాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలల భద్రతపై అవగాహనే రక్షణ కవచం

### - పోక్సో చట్టంపై విద్యార్థులకు న్యాయ విజ్ఞానం




**హుజూరాబాద్, అక్టోబర్ 26 (జనం సాక్షి) :** బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టేందుకు విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించాలని రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. వీణప్రణతి సూచించారు. సోమవారం పట్టణంలోని కాకతీయ కాలనీలో గల మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. పోక్సో చట్టం, మంచి స్పర్శ,చెడు స్పర్శ మధ్య తేడా, అసభ్య ప్రవర్తనను గుర్తించడం వంటి అంశాలను వివరించారు. ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు పాల్పడినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడటం శిక్షార్హమని, ఇలాంటి ఘటనలను దాచిపెట్టకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గీతా షాజు, డైరెక్టర్ షాజు థామస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణిలో దీర్ఘకాలంగా ఒకే స్థానాల్లో ఉన్న అధికారులను బదిలీ చేయాలి

### పర్చేస్ డిపార్ట్మెంట్ కొనుగోళ్లపై సమగ్ర విజిలెన్స్ విచారణ జరపాలి

### ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు, బీజేపీ నాయకులు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్



**రామగిరి, అక్టోబర్ 26, (జనంసాక్షి) :** సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి పెరగాలంటే కేవలం కార్మికు లపై ఒత్తిడి పెంచడం కాదు, పరిపాలనలో పారదర్శకత, అధికారుల జవాబుదారీతనం కూడా పెరగాలని, దీర్ఘకాలంగా ఒకే స్థానాల్లో పనిచేస్తున్న అధికారులను నిబంధనల ప్రకారం బదిలీ చేసి, సమర్థవంతమైన పాలనకు మార్గం సుగమం చేయాలని బిజెపి నాయకులు, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ముఖ్యంగా పర్చేజ్ డిపార్ట్‌మెంట్‌లో కొనుగోళ్లు, టెండర్లు, కాంట్రాక్టులు, ధరల నిర్ణయం తదితర అంశాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సింగరేణి విజిలెన్స్ విభాగం ఎందుకు సమగ్ర విచారణ చేపట్టడం లేదనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత ఉందో తేల్చాల్సిన బాధ్యత విజిలెన్స్ అధికారులదే అని అన్నారు. సింగరేణిలో విజిలెన్స్ విభాగం నిజంగా స్వతంత్రంగా పనిచేస్తోందా.. లేక అవకతవకలపై చూసీచూడనట్లు వ్యవహరిస్తోందా. ఈ ప్రశ్నలకు యాజమాన్యం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం వెంటనే స్పందించి, దీర్ఘకాలిక పోస్టింగ్‌లపై సమీక్ష నిర్వహించాలని, కొనుగోళ్లు, టెండర్లపై స్వతంత్ర ఆడిట్‌తో పాటు అవసరమైతే ఉన్నతస్థాయి విజిలెన్స్ విచారణ చేపట్టి, తప్పు చేసినవారు ఎవరైనా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు . విచారణ ఫలితాలను ప్రజలకు వెల్లడించా లన్నారు. సింగరేణి ప్రజల ఆస్తి, కార్మికుల చెమటతో నడిచే సంస్థ, అవినీతి ఆరోపణలపై మౌనం వహించడం కాదని..నిజాలను వెలికితీయడమే యాజమాన్యం బాధ్యత అని స్పష్టం చేశారు.



## రూప్లతండా పంచాయతీ పరిధిలో నూతన ఇంద్రమ్మ ఇల్లు గృహప్రవేశం

**రుద్రంగి అక్టోబర్ 26 (జనంసాక్షి)** రుద్రంగి మండలం మానాల గ్రామంలో రూప్లతండా గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నూతన గృహప్రవేశ వేడుక ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఉమ్మడి మానాల మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రిటైర్డ్ ఏడీఈ లక్ష్మణ్, డిసిసి ప్రధాన కార్యదర్శి తూమ్ జలపతి, తండా వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతన గృహంలోకి ప్రవేశించిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమకు ఇండ్లు మంజూరు చేయడంలో సహకరించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, స్థానిక నాయకులు మానాల మోహన్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు.పేదలకు అండగా నిలిచి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు అరెస్ట్

### తెలంగాణ ఉద్యమకారులను కరీంనగర్ ఎఎ టౌన్ పోలీసులు సీఎం ఇల్లు ముట్టడి చేయకుండా అరెస్ట్



**కరీంనగర్, క్రైమ్ అక్టోబర్ 25 ( జనంసాక్షి ) :** సీఎం ఇల్లు ముట్టడి కార్యక్రమం చేసేందుకు ఉద్యమకారులు పిలుపు నిచ్చారు,ఈ సందర్భంగా బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ ఈ అరెస్ట్ లతో ఉద్యమకారులను ఆపలేరని మా హక్కు లను సాధించే వరకు ఉద్యమం చేస్తామన్నారు, గొడిశల రమేశ్ మాట్లాడుతూ మాకు ఉద్యమం కొత్తకాదు తెలంగాణ సాదించు కున్నాం. మహక్కులను సాదించే వరకు పోరాడుతామన్నారు,ఈ విషయం తెలుసులన్న పోలీస్ లు ఉద్యమ కారులను అరెస్టు చేశారు అరెస్ట్ చేసిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నగర అధ్యక్షులు గోడిశల రమేశ్, రాష్ట్ర కార్యదర్శి బొల్లం లింగమూర్తి, కాన్స్టెన్సీ ఇంచార్జి పొన్నం శ్రీధర్ గౌడ్, ప్రధానకార్యదర్శి మంద వెంకన్న,ప్రసాద్, మధునయ్య, కోరేపు సుధాకర్,లింగంపల్లి సత్యనారాయణ, కొలిపాక శ్రీనివాస్,బోయినపల్లి అంజనరావు, మెరుగు రవి, తోట రాకేష్, పల్లె నారాయణ, ఓంకార్, మహిళా నాయకురాలు వొగెటి బిందు, కారంగుల సుజాత, గడ్డం లత, ఉప్పరి శారద, మెరుగు పద్మ, కొరివి పద్మ, అనబోయిన రజిత తదితరులు ఉన్నారు.

## ఎండిన మొక్క పట్టించుకోని పంచాయతీ అధికారులు

**ముస్తాబాద్ అక్టోబర్ 26( జనం సాక్షి)** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంతాల్లో హరితహారం లో భాగంగా మొక్కలు నాటి పచ్చదనంగా గ్రామీణ ప్రాంతాలను ఉంచాలని ఒక పట్టుదలతో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుంటే మరోపక్క గ్రామపంచాయతీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు ఎవరిస్తూన అధికారులు, గ్రామపంచాయతీ ముందు ఎండిపోయిన మొక్కలు ఒక్కొక్క మొక్కకు ప్రభుత్వ ఖర్చు 30, రూపాలు ఉన్నాయి, ఉంటుంది మొక్క పెట్టకుండా పక్కకు వదిలేసి కనీసం నీళ్లు కూడా పోయకుండా వృధాగా ఉండిపోతున్నాయి వీటిని పట్టించుకునేది ఎవరు? మొక్కలు పెట్టేది ఎవరు? నీరు పోసేది ఎవరు. ప్రజా సొమ్మును వృధా చేస్తున్న అధికారులు అని ప్రజలు చర్చించుకుంటున్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సాయం, నిత్యావసర సరుకుల పంపిణీ

**నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఉప సర్పంచ్ నీలం కృష్ణ, గ్రామ యువకులు**



ఎడపల్లి, అక్టోబర్ 26 ( జనంసాక్షి ) : ఎడపల్లి మండలం జానకంపేట్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆ కుటుంబానికి గ్రామ ఉప సర్పంచ్ నీలం కృష్ణ, వార్డు సభ్యులు, గ్రామ యువకులు అండగా నిలిచారు. గ్రామస్థుల సహకారంతో మృతుడి అంత్యక్రియల నిర్వహణకు సహాయం అందించడంతో పాటు, కుటుంబానికి నిత్యావసర సరుకులు, కొంత నగదును అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఉప సర్పంచ్ నీలం కృష్ణ తన మిత్రులు, గ్రామ యువకులతో కలిసి ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థుల సహకారంతో బాధిత కుటుంబానికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందజేయడంతో పాటు, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన గ్రామ యువకులు, సహకరించిన గ్రామస్థులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం, నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. గ్రామంలో ఐక్యత, సేవాభావంతో ఇలాంటి సహాయ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలం కృష్ణ, వార్డు సభ్యుడు మురళి, యువకులు పేరక రవి, ఉప్పు రఘువరన్, చేపూరి శ్రీనివాస్, నీలం సుమన్, వాచర్ రాజు, బంటి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు

## పేదింటి ఆడబిడ్డల పెళ్లిలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

### 17మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత..



**చిగురుమామిడి అక్టోబర్ 26(జనంసాక్షి):** పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్ తెలిపారు.సోమవారం చిగురుమామిడి మండల కేంద్రంలో తాసిల్దార్ కనకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో,మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 17మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను వారు ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ,దిశా నిర్దేశంతో చిగురుమామిడి మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని కొనియాడారు.ప్రజా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా, మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని, ప్రజా సంక్షేమమే పరమావధిగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల భారం తగ్గించేందుకు ఈ పథకాలు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ కనకయ్య,సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్,సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచ్ లు ఆకవరం భవాని శివప్రసాద్,జంగా శిరీష వెంకట రమణారెడ్డి, చింతపూల నరేందర్,అలువాల శంకర్,గూళ్ళ రజిత రాజు, మండల ఆర్బి చిర్ర నాగరాజు,సింగిల్ విండో డైరెక్టర్ పోటు మల్లారెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు,రెవెన్యూ అధికారులు,లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నీటి సంరక్షణ పై అవగాహన

**మల్యాల అక్టోబర్ 26 (జనంసాక్షి)**
ఎల్ నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి సమస్యను అధిగమించడానికి చర్యలలో భాగంగా సర్పంచ్ బోట్ల జయ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గ్రామపంచాయతీ ద్వారా సరఫరా చేసే నల్లాలకు గేట్ వాల్ ను బిగించి నీటిని వృధా చేయవద్దని నీరు మన జీవనాధారం నీటిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బాధ్యత నీటిని పొదుపు చేద్దాం, ప్రకృతిని రక్షిద్దాం, కరువుని తరిమి కొట్టాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిరిసిల్లలో ఘనంగా వెంకన్న రథోత్సవం

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని పులకించిపోయారు. భక్తిశ్రద్ధలతో రథోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. రథోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుతూ నేత్రపర్వంగా కొన సాగింది.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్, జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతేతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు.రథోత్సవానికి భక్తులు భారీగా తరలివచ్చిన నేపథ్యంలో పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ను క్రమబద్ధీకరిస్తూ రథయాత్ర సజావుగా సాగేందుకు చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించింది.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన రథోత్సవం భక్తుల కోలాహలం, గోవింద నామస్మరణ మధ్య వైభవంగా ముగిసింది. దీంతో సిరిసిల్ల పట్టణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## ఖమ్మం రాష్ట్రస్థాయి పోటీలకు కరీంనగర్ బాలికల జట్టు ఎంపిక



**కరీంనగర్ కల్చరల్, అక్టోబర్ 26 (జనంసాక్షి)**
కరీంనగర్ ఉమ్మడి జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ స్టేడియంలో జూనియర్ బాలికల అండర్?19 హ్యాండ్బాల్ జిల్లా జట్టు ఎంపిక ట్రయల్స్ నిర్వహించారు. ఈ ట్రయల్స్లో సుమారు 50 నుంచి 60 మంది క్రీడాకారిణులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడాకారిణుల ఆటతీరు, నైపుణ్యాలను పరిశీలించి రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేశారు.ఎంపికైన క్రీడాకారిణులు అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకు ఖమ్మంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్బాల్ టోర్నమెంట్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ బాలికలను క్రీడల్లో ప్రోత్సహించడంతోపాటు హ్యాండ్బాల్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారిణులు రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ అథ్లెటిక్స్ ఇంటర్నేషనల్ ప్లేయర్, మాస్టర్ అథ్లెటిక్స్ జనరల్ సెక్రటరీ నీలం లక్ష్మణ్, జిల్లా హ్యాండ్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్ రావు, జనరల్ సెక్రటరీ బసరవేణి లక్ష్మణ్, కోచ్లు వెంకటేష్, ప్రభాకర్, పీఈటీలు అమరేందర్, శివాజీ, సాయి, సంపూర్ణ, విజయ్, సీనియర్ క్రీడాకారులు రమేష్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 5 ఫిర్యాదులు

**మల్యాల అక్టోబర్ 26 (జనం సాక్షి)**
మల్యాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.గంట వరకు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 5 ఫిర్యాదులు వచ్చాయని రెవెన్యూ కు సంబంధించి 3 హౌసింగ్ సంబంధించి 1 పోలీస్ కు సంబంధించి 1 సంబంధించి వచ్చాయని నోడల్ అధికారి ఎంపీడీవో తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి,ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీఓ ఆమని,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీరాజ్ అధికారులను అడ్డుకున్న నారాయణపూర్ గ్రామస్తులు

**దీక్ష శిబిరంలో కూర్చొని మద్దతు తెలిపిన పిఆర్ ఈఈ. డిఈ**

**గంగాధర అక్టోబర్ 26 (జనంసాక్షి):**
మండలంలోని నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు గత 79 రోజులుగా గ్రామంలో నిరహార దీక్ష చేస్తున్నారు సోమవారం పంచాయతీరాజ్ అధికారులు ఈఈ జనార్దన్. డిఈ రాజేంద్రప్రసాద్ జీ రాంజీ లో గ్రామంలో రోడ్డు వేయడానికి పరిశీలనకు నారాయణపూర్ గ్రామానికి వెళ్ళి చెరువు కట్ట వైపు రోడ్డును పరిశీలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకుని గ్రామంలో ఎలాంటి సర్వే చేయకూడదని ఆందోళన చేశారు గ్రామస్తులు చేపట్టిన దీక్ష శిబిరం వద్దకు అధికారులను తీసుకుని వచ్చి తమకు మద్దతు తెలుపాలని కోరగా ఈఈ.డిఈ లు దీక్ష శిబిరంలో కూర్చొని గ్రామస్తులకు మద్దతు తెలిపారు.

# విద్యార్థులకు పోలీస్ విధులపై అవగాహన

### -పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**కేశవపట్నం అక్టోబర్ 26 జనం సాక్షి:**
పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను పురస్కరించుకొని కేశవపట్నం పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, కేసుల నమోదు, నేరాల దర్యాప్తు, కోర్టు ప్రక్రియల గురించి విద్యార్థులకు వివరించారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు పోషించే కీలక పాత్రను వివరించి, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కేశవపట్నం ఎస్ఐ కే.శేఖర్ విద్యార్థులకు సూచించారు.

**అత్యవసర హెల్ప్లైన్ నంబర్లపై అవగాహన**
అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వినియోగించుకోవాల్సిన హెల్ప్లైన్ నంబర్ల గురించి విద్యార్థులకు వివరించారు. పోలీసు సహాయం, ఇతర అత్యవసర సేవల కోసం 112, ఆపదలో ఉన్న పిల్లల రక్షణ కోసం 1098, మహిళల భద్రత కోసం 181, సైబర్ ఆర్థిక మోసాలపై ఫిర్యాదు చేసేందుకు 1930, వైద్య అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ కోసం 108, అగ్నిప్రమాదాల సమయంలో 101 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని పోలీసులు సూచించారు. ఓటీపీలు, పాస్వర్డ్లు, బ్యాంకు ఖాతాల వివరాలను ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఆపద ఎదురైనప్పుడు భయపడకుండా సంబంధిత హెల్ప్లైన్ నంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

విద్యార్థులకు పోలీస్ వ్యవస్థపై అవగాహన కల్పించడం, చట్టాల పట్ల గౌరవాన్ని పెంపొందించడం, బాలల హక్కులు, మహిళల భద్రతపై చైతన్యం తీసుకురావడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు బలోపేతం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ సంపత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, విద్యార్థులకు పాల్గొన్నారు.

